WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 13, 2025 | సంపుటి - 21 | సంచిక 176 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మధ్యప్రదేశ్ టూ మహాముత్తారం

- యథేచ్ఛగా జీరో మద్యం దందా
- అటవీ గ్రామాలకు సరఫరా
- ఎక్సైజ్ పోలీసుల దాడితో వెలుగులోకి

### ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

జీరో మద్యం వ్యాపారం అటవీ గ్రామాలకు పాకింది. మధ్యప్రదేశ్ నుంచి కొందరు జీరో మద్యాన్ని పల్లెల్లో అమ్మకాలకు తెర లేపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు మధ్యప్రదేశ్ నుంచి జీరో మద్యం తీసుకువచ్చి ఇక్కడ నిల్వ చేస్తున్నారు. నిల్వచేసిన జీరో మద్యంను గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,



వివరాలు 2లో..



## విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి

2లో..

- అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి
- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్, నినాదం:

ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు.

## 19న బడ్జెట్

### ప్రవేశ పెట్టనున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- 21, 22 తేదీల్లో చర్చ
- మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు
- 17,18 తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ
- బీఏఏసీ సమావేశంలో నిర్ణయం

2లో..

## సంఘ విద్రోహి సతీష్‌పై రౌడీషీటు తెరవాలి

- అడ్వకేటు ముసుగులో అక్రమ దందాలు
- దళితులపై ఆగని తౌటం దారుణాలు
- అరెస్టు చేసి అరాచకాలను ఆపాలి
- ఖని చౌరస్తాలో ప్లకార్డులతో బాధితుల నిరసన

దళితులతో పాటు అమాయక ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘ విద్రోహి, గోదావరిఖని అడ్వకేటు తౌటం సతీష్ ను పోలీసులు తక్షణమే అరెస్టుచేయాలని దళిత సంఘాల సభ్యులు డిమాండ్ చేసారు. పవిత్ర న్యాయవాద వృత్తిని తన చీకటి వ్యవహారాలకు వినియోగించుకుంటూ సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్న సతీష్ పై పోలీసులు ఉక్కుపాదం మోపి, జైలుకు పంపాలన్నారు. ఈ మేరకు బుధవారం తౌటం సతీష్ దళితులపై చేస్తున్న అరాచకాలను నిరసిస్తూ స్తానిక ప్రధాన చౌరస్తాలో ప్లకార్డులతో ర్యాలీతీసి నిరసన చేపట్టారు.



గోదావరిఖని, మార్చి 12(నినాదం):

జనగామ తాజా మాజీ కార్పొరేటర్, దళితమహిళా నేత జనగామ కవిత సరోజని మాట్లాడుతూ తౌటం సతీష్ అడ్వకేట్ ముసుగులో అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షున్నని, తాను ఏం చేసినా చెల్లుతుందంటూ నగరం మొత్తం భూకబ్జాలకు పాల్పడుతున్నాడన్నారు.సామాన్య ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. సతీష్ పై ఆరునెలల క్రితమే అట్రాసిటి కేసు నమోదయిందన్నారు. కాగా తాజాగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మరో కేసు నమోదుకాగా, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్నట్లు తెలిపారు.అందరికీ హాని చేసే సతీష్ ను పోలీసులు తక్షణమే అరెస్టు చేసి దళితహక్కులను కాపాడాలని విన్నవించారు. ఓ అడ్వకేటుగా ఉండి గతంలో బ్రాండీ షాపు నిర్వహించాడని, సింగరేణి స్థలమైన పోచమ్మ మైదానంలోని స్థలాన్ని కబ్జా చేసి రెండతుస్తుల భవనం కట్టిన కబ్జా కోరని ఆరోపించారు. మార్కండేయ కాలనీలోని భూములను చెరబట్టి నో అబ్జెక్షన్ పేరుతో బలవంతపు వసూళ్లు చేసిన చరిత్ర సతీష్‌దని వివరించారు. ఏఐటియుసి అగ్రనేత స్వర్గీయ మాదిరెడ్డి బాస్కర్ రావు కుమారుడు దివంగత నాగరాజు సతీమణి లీలాదేవిని సైతం బెదిరించినట్లు ఆరోపించారు. ఇంతటి క్రిమినల్ నేపథ్యం గల తౌటం సతీష్ పై పోలీసులు ఉక్కు పాదం మోపి రౌడీ షీట్ తెరవాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు పనులతో ప్రజలను పీడిస్తున్న సదరు సతీష్ ను కొంతమంది గోదావరిఖని అడ్వకేట్లు సమర్థించడాన్ని మానుకుని, తక్షణమే అతనిని బార్ అసోసియేషన్ నుండి బహిష్కరించాలని సదరు ఆందోళన కారులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జనగామ కవిత సరోజిని, స్వప్న, రవికుమార్, శ్రీకాంత్, మణిమాల, సంతోషి, లావణ్య, రాజేష్, రామక్రిష్ణ, మల్లేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








### ప్రతిపక్షంలో కూర్చోవడం నాకు కొత్తేమీ కాదు

- మూడునాలుగేళ్ల తరవాత మళ్లీ మనదే అధికారం
- అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే మన పయనం
- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో మాజీ సీఎం జగన్ ఉద్ఘాటన

వివరాలు 4లో..

## గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం

### అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు

- ప్రైవేట్ రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- జూనియర్ లెక్చరర్లకు ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సీఎం రేవంత్


### ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వానం

కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

వివరాలు 2లో..



## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు



అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణు దేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు.

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్ ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం

2లో..

హైదరాబాద్,మార్చి12(నినాదం):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు.

## తొందరగా పిల్లలను కనండి

పెళ్లయిన జంటకు ఉదయనిధి సూచన

2లో..

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

- 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్



2లో..

## గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించారు

- గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ విమర్శలు



వివరాలు 2లో..

### అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

## భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు



### సభలో చర్చ.. ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్

భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

# గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం

**హైదరాబాద్,మార్చి12(నినాదం):**

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చి దిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను



నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావి తరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి , సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి

కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలా మంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## 19న బడ్జెట్..

తెగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాద కుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది.21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.




## తొందరగా పిల్లలను కనండి

చెన్నై : లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే, రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. ' 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ పక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో , అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే పక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే , కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతోసహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జననాల రేటను నియంత్రిస్తూ వస్తున్నాయని, దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది ' అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభబూ 7 కోట్లు కాబట్టి , డీలిమిటేషన్ పక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31 కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100 కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అరెస్టు చేసినట్లు 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజ్యసభలో ఈమేరకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్-బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ఎఫ్ నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడిరచారు. గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్-బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.

## భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి 'సంతృప్తికర సమాధానం రాకపోవడంతో' వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు.

## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు



రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడిరచారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు.గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడిరది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు




**హైదరాబాద్, నినాదం:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

## మధ్యప్రదేశ్ టూ మహాముత్తారం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

జీరో మద్యం వ్యాపారం అటవీ గ్రామాలకు పాకింది. మధ్యప్రదేశ్ నుంచి కొందరు జీరో మద్యాన్ని పల్లెల్లో అమ్మకాలకు తెర లేపారు. గత కొద్ది నెలలుగా గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు మధ్యప్రదేశ్ నుంచి జీరో మద్యం తీసుకువచ్చి ఇక్కడ నిల్వ చేస్తున్నారు. నిల్వచేసిన జీరో మద్యంను గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇతర రాష్ట్రాల నుంచి జీరో మద్యం తీసుకువచ్చి అమ్ముతున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు అందిన పక్కా సమచారంతో బుధవారం మహాముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో దాడులు నిర్వహించగా జీరో మద్యం అమ్మకాల బాగోతం బయపడింది. అయితే ఇప్పటికే మండలంలోని ఓ ప్రాంతంలో గుట్టుగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన జీరో మద్యంను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లక్షల విలువ చేసే జీరో మద్యం ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకోవడం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. అయితే పల్లెల్లో బెల్ట్‌షాపుల్లో జోరుగా మద్యం అమ్మకాలు జరుగుతున్న క్రమంలో కొంతమంది జీరో మద్యం అమ్మకాలకు తెరలేపినట్లు తెలుస్తుంది. అయితే మధ్యప్రదేశ్ నుంచి బారీ ఎత్తున తీసుకువచ్చిన జీరో మద్యంను కేవలం మహాముత్తారం మండలంలోనే సరఫరా చేశారా లేక ఇతర ప్రాంతాలకు సైతం తరలించారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ మద్యం అమ్మితే చర్యలు తప్పవు...బి.కిష్టయ్య, ఎక్సైజ్ ఎస్ఐ కాటారం

ఎక్కడైనా సుంకం చెల్లించని, అక్రమ మద్యంను ఎవరైనా అమ్మినా, కలిగి ఉన్నా, రవాణా చేసిన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని... తెలిపారు. బుధవారం డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్స్సైస్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్స్సైస్ సూపరింటెండెంట్ లింగచారి ఆధ్వర్యంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, ప్రోహిబిషన్ అధికారులు సంయుక్తంగా ఏకకాలంలో మహాముత్తారం మండలం కనుకునూరు, సింగంపల్లి, మహాముత్తారం, నర్సింగాపూర్ గ్రామాలలో అక్రమ, సుంకం చెల్లించని మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడుల్లో 9.375 లీటర్ల సుంకం చెల్లించని మద్యం, 21.96 లీటర్ల అక్రమ మద్యం, 22.1 లీటర్ల బీర్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఇద్దరు వ్యక్తులను అదుపులోకీ తీసుకొని 5 గురి వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ దాడుల్లో వరంగల్ ఎన్ఫోర్స్‌మెంట్ ఏసీ ఎన్ రజిత, జి.చంద్రశేఖర్, సిబ్బంది హెచ్‌కానిస్టేబుల్ రాంచందర్, డీటీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జె. బాలు, పి. హరిబాబు, వెంకట్రాజు, కోటేష్, శివకుమార్, రమణ, వరుణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించారు

**హైదరాబాద్, మార్చి12 నినాదం:**

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్ ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.






# మోడీకి ప్రత్యమ్నాయం ఏదీ!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసర మైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజ కీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెం టులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణితి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడి రది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగు లదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచే సిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతు న్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవి నీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవ డంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడిరది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించు కోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిరదనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలి పోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# బలూచ్ భగభగ



**పాకిస్తాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ**

(బీఎల్ఏ)మార్చి 11న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసింది. 182 మంది ప్రయాణికులను బందీలుగా చేసుకున్నట్లు బీఎల్ఏ పేర్కొంది. ఇప్పటివరకు 11 మంది పాకిస్తానీ సైనికులు మరణించారని బీఎల్ఏ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం మొత్తం రైలు బీఎల్ఏ ఆధీనంలో ఉంది.పాకిస్థాన్ లో రైలు హైజాక్ పైఅంతర్జాతీయ స్థాయిలో చర్చనీ యాంశంగా మారింది. బలూచిస్థాన్ వేర్పాటువా దులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతు న్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వే మార్గాలు, వాహనా లపై దాడులు చేస్తున్నారు. గత నవంబరులో క్వెట్టా రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 26 మంది మరణించారు. 62 మంది గాయపడ్డారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌కు ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరి హద్దులుగా ఉన్నాయి. బలూచ్ ప్రజల స్వయం నిర్ణ యాధికారం, పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోరుతూ బీఎల్ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకేలు బీఎల్ఏను ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. చైనా చేపట్టిన చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) బలూచిస్థాన్ గుండా వెళ్తుండడం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సీపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ పేర్కొంటుండగా.. తమ ప్రాంత వనరులను కొల్ల గొట్టడానికి ఇదో ఎత్తుగడ అని స్థానికులు ఆరోపి స్తున్నారు.బలూచ్ లిబరేషన్ ఆర్మీ జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ నేపథ్యంలో అసలు ఏమిటీ బలూచిస్థాన్ వివాదం తెలుసుకుందాం.

పాకిస్తాన్‌లో అతిపెద్ద ప్రావిన్స్ ''బలూచిస్తాన్'' విముక్తి కోసం అనేక ఏళ్లుగా పోరాటాలు జరుగు తున్నాయి. బలూచిస్తాన్‌ను స్వతంత్ర్య దేశంగా మార్చాలన్న లక్ష్యం కోసం దశాబ్దాలుగా పాకిస్తాన్, ఇరాన్ దేశాల్లోని కొన్ని గ్రూపులు పోరాడుతు న్నాయి. ఇటీవల సీమాంతర ఉద్రిక్తతలు మరోసారి తలెత్తాయి.తమ ప్రాంతాన్ని పాకిస్తాన్ అన్యాయంగా కలుపుకుందని, తమ వనరులను పాకిస్తాన్ దోచుకుంటోందని అక్కడి ప్రజలు ఆరో పిస్తున్నారు. ఇలా ఆరోపించే వారిని పాక్ ఆర్మీ కిడ్నాప్ చేసి, క్రూరంగా హత్యలకు పాల్పడుతుం దనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నిజానికి పాక్ ఆర్మీ బలూచిస్తాన్‌లో మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందనేది స్పష్టం.

ఈ ప్రావిన్స్‌లో 20,000 మందికి పైగా పురుషులు, మహిళలు మరియు పిల్లలను చట్టవిరుద్ధంగా నిర్బంధించారని సైన్యంపై ఆరోపణలు ఉన్నాయి. మహిళలపై అత్యాచారం చేసి చంపేవారు. ప్రభు త్వానికి ఎదురుతిరిగిన వారిని కిడ్నాప్ చేసి చింపే సేవారు. కొన్ని సందర్భాల్లో గోర్లు పీకేసిన, తలలో రంధ్రాలు ఉన్న మృతదేహాలు దొరికాయంటే, పాక్ ప్రభుత్వ మానవహక్కుల ఉల్లంఘన అర్థం అవుతుంది.పాకిస్తాన్‌లోనే అతిపెద్ద రాష్ట్రం బలూచి స్తాన్. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పుష్కలమైన వనరులు ఉన్న ప్రాంతమే అయినప్పటికీ, ఆశించిన స్థాయిలో మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు.

బలూచిస్తాన్ అనే పేరును పాకిస్తాన్‌లోని రాష్ట్రానికే కాకుండా పొరుగునే ఇరాన్, అఫ్గానిస్తాన్‌లోనూ ఉన్న కొంత భూభాగాలతో కలిపి ఉన్న ప్రాంతం మొత్తాన్నీ సూచించడానికీ వాడుతుంటారు.తిరుగు బాటు, తీవ్రవాదం, మానవహక్కుల ఉల్లంఘనలు వంటివి బలూచిస్తాన్ చరిత్రలో ఇమిడి ఉన్నాయి. పొడవైన అరేబియా సముద్ర తీర ప్రాంతం, ఇరాన్, తాలిబాన్ పాలనలో ఉన్న అఫ్గానిస్తాన్‌లతో సరిహ ద్దులను కలిగి ఉంది.

నిజానికి ప్రస్తుతం బలూచిస్తాన్‌లోని క్వెట్టా, తర్బుత్ వంటి కొన్ని ప్రాంతాల్లోనే పాక్ ప్రభుత్వ ఆధిపత్యం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో తిరుగుబాటు దారులదే పైచేయి. ఇటీవల పాక్ పార్లమెంట్‌లో ఓ ఎంపీ మాట్లాడుతూ.. బలూచిస్తాన్ పాకిస్తాన్ నుంచి విడి పోతుందా..? అని మాట్లాడటం సంచలనంగా మారింది.భారతదేశానికి స్వాతంత్ర్యం రాగానే, కశ్మీర్‌ను మనదేశంలో కలిపేందుకు అక్కడి రాజు హరిసింగ్ వెనుకాముందూ ఆడాడు. ఆయన తన నిర్ణయాన్ని తీసుకునే వరకు, ఇండియా వేచి చూసింది. కానీ బెలూచిస్తాన్ విషయంలో అలా కాదు. స్వాతంత్ర్యానంతరం అక్కడి పాలకుడు అహ్మద్ యార్‌ఖాన్, పాకిస్తాన్‌కు దక్షిణాన ఉన్న తమ రాజ్యం స్వతంత్ర్యంగానే ఉండిపోవాలని ఆశించాడు. కానీ యార్‌ఖాన్ నిర్ణయం కోసం వేచి ఉండటానికి అదేమీ భారతదేశం కాదు. ఏప్రిల్ 1948 నాటికి బెలూచిస్తాన్‌లోకి ప్రవేశించిన పాక్ సైన్యం, ఆ ప్రాంతాన్ని బలవంతంగా తమ అధీనం లోకి తెచ్చుకుంది. దిక్కుతోచని స్థితిలో యార్‌ఖాన్ తన రాజ్యాన్ని అప్పగించాడు . అయితే బెలూచి స్తాన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలని కోరాడు. ఆ మాటని పాకిస్తాన్ ఎలాగూ పట్టించుకోలేదు.బలూ చిస్తాన్‌లో ఉన్న వనరుల్ని దోచుకుంటూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధిని మాత్రం పాకిస్తాన్ ప్రభుత్వం విస్మరిస్తోందని బలూచిస్తాన్‌లోని స్థానిక ప్రజలు, ముఖ్యంగా బలూచ్‌లు ఆరోపిస్తున్నారు. దశాబ్దాల కాలంగా బలూచిస్తాన్‌లో నెలకొన్న అశాంతికి, తిరుగుబాటుకు అదే ప్రధాన కారణమని వారు చెప్తున్నారు.బలూచిస్తాన్‌లోని తిరుగుబాటుకు భార తదేశం సాయం చేస్తోందన్నది పాకిస్తాన్ ముఖ్య ఆరోపణ. మన దేశ గూఢచర్య వ్యవస్థ (రా)అక్కడి తరుగుబాటుదారులను రెచ్చగొడుతోందని పాక్ విమర్శిస్తూ వచ్చింది. అయితే ఈ ఆరోపణలను భారతదేశం ఖండిస్తూనే వచ్చింది. కశ్మీర్‌లో పాకిస్తాన్ జోక్యాన్ని తక్కువ చేసేందుకే, ఆ దేశం ఇలాంటి ఆరోపణ చేస్తోందని భారతదేశం అంటోంది.


పిన్నింటి బాలాజీ రావు
హనుమకొండ
9866776286




# చెడుపై మంచి విజయమే
## హోలికా దహనం, హోలీ పర్వదినం



**(13 మార్చి "హోలికా దహనం", 14 మార్చి "హోలీ పర్వదినం" సందర్భంగా)**

హోలికా దహనం (చోటీ హోలీ) చెడుపై మంచి లేదా రాక్షసత్వంపై మానవత్వం గెలిచిన రోజుగా హిందూ సమాజం భక్తిపూర్వకంగా మహదానం దంతో జరుపుకున్నారు. జీవితంలో అహంకారం దుష్టశక్తుల రూపంలో వచ్చే కష్టనష్టాలనే చీకట్లను కాల్చి వేస్తూ భక్తి, దేవుడిపై నమ్మకం, మంచి వెలుతురు వైపు నడిచే రోజుగా హోలికా దహన పర్వదినాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. 13 మార్చిన రాత్రి ప్రదోష వేళల్లో హోలికా దహనం, 14 మార్చి ఉదయం హోలీ రంగుల పండుగను జరుపుకోవడం కొనసాగుతూ వస్తున్నది. ఒడిసా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో హోలీకి ముందు రోజు "డోల్ పూర్ణిమ" వేడుకలను జరుపుకుంటూ కృష్ణుడు, రాధల విగ్రహాలను తీసు కువచ్చి, రంగు ధూళితో మసకబార్చి, వీధుల నిండా ముగ్గులు వేసి పర్వదిన ప్రేమామృత సారాన్ని ఆస్వాదిస్తారు.

హోలికా (భోగి మంటలు) దహన పర్వదినం:

హోలికా దహనంతో దుష్టశక్తులు, వ్యాధుల వ్యాప్తి, ఆర్థిక ఇబ్బందులను కాల్చి బూడిద చేసే మంటలుగా హోలికా దహనాన్ని నిర్వహిస్తూ ఎండు కర్రలు, పిడకలు, ఎండు ఆకులు లాంటివి వేసి మండిస్తూ, ఆ మంటల చుట్టు సంతోషంగా నాట్యాలు, ప్రదక్షిణలు/ప్రార్థనలు చేయడం, హోలికా బొమ్మను మంటల్లో వేసి దుష్టశక్తులను దహనం చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ మంటల వెలుగులకు టెంకాయలు, గోధుమలు, చెరుకు గడలు, కర్పూరం, బుక్కగులాలు లాంటివి సమర్పిస్తూ మంటల చుట్టు భక్తితో ప్రదక్షిణలు చేస్తారు. పుష్కలంగా పంట దిగుబడి రావాలని, చీడపీడలు తొలిగి పోవాలని రైతులు వేడుకుం టారు. హోలికా మంటలు పర్యావరణ శుద్ధికి, వ్యాధి కారక చెడు సూక్ష్మజీవుల దహనానికి, ఆ బూడిదను ఒంటికి పూసుకోవడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెర గడానికి కూడా సహకరిస్తాయని నమ్ముతారు. చలికాలం పోతూ వసంత రుతువు ఆగమనానికి గుర్తుగా కూడా ఈ పండుగను పరమానందంతో భక్తిపూర్వకంగా వేడుకలు నిర్వహించుకోవడం ఆన వాయితీగా వస్తున్నది.

హోలికా దహనం, ప్రహ్లాదుడి రక్షణ:

హిందూ పురాణశాస్త్రాల ప్రకారం ప్రహ్లాదుడు, హిరణ్యకశపుడి కథను మూలంగా తీసుకొని వివ రించడం జరుగుతుంది. క్రూరత్వం కలిగిన హిర ణ్యకశపుడనే రాక్షస రాజు తానే భగవంతుడినని, తనను మాత్రమే అందరు పూజించాలని ప్రజలపై ఒత్తిడి తెస్తాడు. అతని సుపుత్రుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తి భక్తుడిగా జపం చేస్తూ, తండ్రి మాటలను పెడచెవిన పెడుతూ భగవాన్ విష్ణువు భక్తిలో మునిగి పోతాడు. తన కూమారుడిపై ఎంత ఒత్తిడి లేదా ఎన్ని బాధలు పెట్టినా విష్ణు జపం మానకుండా తండ్రి కోపానికి గురి అవుతాడు. హిరణ్యకశపుడి సోదరి హోలికాకు అగ్నిని తట్టుకునే ప్రత్యేక వరం ఉంటుంది. దానిని ఆసరాగా చేసుకొని ప్రహ్లాదుడిని తన ఒడిలో కూర్చోపెట్టుకొని మంటల్లో దిగాలని హిరణ్యకశ పుడు కోరుతాడు. అలా ప్రహ్లాదుడితో పాటు హోలిక కూడా మంటల్లో కూర్చోవడంతో చెడు బుద్ధి ప్రదర్శించిన హోలికా ఆ మంటల్లో దహనం కావడం, సద్బుద్ధిగల విష్ణు భక్తుడైన ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడడం జరిగింది. అందు వల్ల హోలికా దహనం రోజున మంటల్లో హోలికా బొమ్మను కూడా దహనం చేస్తూ చెడును పారద్రో లడం ఒక సదాచారంగా వస్తున్నది.

హోలీ రంగుల పర్వదినం:


హిందూ సమాజంలో హోలీ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. భారత్‌లో ప్రతి ఏట ఫాల్గుణ మాస పౌర్ణమి పుణ్య గడియల్లో మార్చి 14, 2025న పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతున్నది. హోలీ పండుగ ముందు రోజు 13 మార్చి 2025న హోలికా దహనం నిర్వహిస్తారు. హోలీ పండుగ రోజు సరదాగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా అందరూ కలిసి సంబ రాలను చేసుకుంటారు. చెడుపై మంచి విజయం, శీతాకాల ముగింపును హోలీ సూచిస్తుంది. పంట దిగుబడులకు కృతజ్ఞతాపూర్వకంగా కూడా ఈ పర్వదినాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకుం టారు. హోలీ రోజు ఉదయం రంగు పొడులను పూసుకోవడం, స్వీట్లు పంపిణీ చేసుకోవడం, భంగ్ లేదా తండై తాగడం, పలు రకాల స్నాక్స్ తినడం, నృత్యాలు చేయడం, రోడ్ల వెంట, ఇంటి ముందర, ఊరువాడల్లో బంధువులు, స్నేహితులు సప్తవర్ణాల రంగులను చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల నడుమ నీటి తుపాకులతో రంగు నీటిని పిచికారీ చేసుకుంటూ ప్రజలంతా సమూహాలుగా చేరి పర మానంద భరితంగా పర్వదినాన్ని ఆస్వాదిస్తారు. హోలీ సంబరాల అనంతరం స్నానాలు చేసి సాయంత్ర వేళల్లో బంధువుల ఇళ్లకు వెళ్లి పెద్దలకు పాదాభివందనం చేస్తూ ఆశీర్వచనాలు పొందుతారు.

మనలో దాగిన చెడు ఆలోచనలు, ప్రతికూల భావాలను హోలికా లేదా భోగి మంటల్లో దహనం చేస్తూ మంచి బాటన నడవడానికి నేడే శ్రీకారం చుడదాం, ఇతరుల దురాలోచనలను సహితం అగ్నికి అర్పిస్తూ, రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాలు నింపాలని కోరుకుంటూ, సద్గుణ సమాజ స్థాపనకు పూనుకుందాం, సమాజ శాంతికి గొడుగులు పడదాం.


- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037


# కాలం భగవత్ స్వరూపం

కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ రామాయణంలో కాలం గురించి చెబుతూ...'కాలోహి దురతి క్రమః' అంటారు వాల్మీకి మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కద లకుండా చేయగలగడం... లోకంలోఎవరికీ సాధ్య పడదని. సాధారణ సిద్దాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే. కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడి చ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలి గిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటి పోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైన దిగా చెప్పబడేది కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించు కోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాడు.



# అధికారంలో ఉన్నా...ప్రతిపక్షంలో ఉన్నా
## ప్రజల వెంటే మనది నిరంతర పయనం

**ప్రతిపక్షంలో కూర్చోవడం నకు కొత్తేమీ కాదు**
**మూడునాలుగేళ్ల తరవాత మళ్లీ మనదే అధికారం**
**వైసిపి ఆవిర్భావ వేడుకల్లో జగన్ ఉద్ఘాటన**

అమరావతి :

అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడు కలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్క రించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధి కారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమా ధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడు తూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిరది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3`4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని రు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తా వించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. ప్రజాభ్యుదయమే పరమావధిగా ఎదు గుతున్న వైఎస్సార్‌సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను.. నేను ఉన్నానంటూ' ప్రజలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 15వ ఏట అడుగుపెడు తున్నాం. కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షల దిశగా అడుగులు వేసిన పార్టీగా వైసిపసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. ప్రజల ఆశలకు ఒక రూపం ఇచ్చిన ఘనత పార్టీ సభ్యులదన్నారు. ఈ మూడేళ్లలోనే.. మూడు దశబ్దాల అభ్యుదయం కన్పిస్తోందన్నారు. అధికారం కోసం కొట్లాడే రాజకీయం కాకుండా సేవ చేయడంలో పోటీ చూపిస్తోంది కాబట్టే ఇంత ప్రజాదరణ దక్కుతోంది అన్నారు. జగన్ పాలనలో సంక్షేమానికి గట్టి పునాది వేశాం. అది మన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే



సాధ్యమైందని సజ్జల అన్నారు. ప్రతి కుటుంబం కుంగిపోతున్న తరుణంలో.. విద్యా, వైద్యం అందిస్తూ సమగ్ర మార్పునకు కృషి చేశారు. చదువు కొనాల్సిన అవసరం లేకుండా.. చదువుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రాజకీయంగా అన్ని వర్గాలకు సాధికారత తీసుకొచ్చాం. మహిళలకు నిజమైన సాధికారత దిశగా అడుగులు వేశామని సజ్జల పేర్కొన్నారు.మనకు ప్రత్యర్థులు ఎవరూ లేరు...ప్రజల్ని మోసం, దగా చేసే వారే ప్రజలకు ప్రత్యర్థులు. అటువంటి వారి కుయుక్తులకు చెక్ పెట్టాలి. మిగిలిన పార్టీలకు మనకు పొంతన లేదు. శాశ్వతంగా ప్రజల మన్ననలు పొందేలా నిలబడే పార్టీ మనది.ప్రజల జీవితంలో మమేకం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు' అని సజ్జల రామకృ ష్ణారెడ్డి అన్నారు.

# ఆడపిల్లలు విద్యలో రాణించాలి




**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 12(నినాదం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం, మహబూబాబాద్, మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. కార్యక్ర మం లో అధ్యక్షులు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాల్సి నటువంటి తెలివితేటలు పెంపొందించుకుంటా రన్నారు. బాలికలను బతకానిద్దాం,బాలికలను చదవనిద్దాం అని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసి,ప్రసంగించిన వారి యొక్క సలహాలు సూచనలు పాటించి తగిన రక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మహేశ్వరి,జెండర్ స్పెషలిస్టు అరుణ, సౌజన్య,ఫైనాన్స్ లెటరసి స్పెషలిస్ట్ సంధ్యారాణి లు బి.బి.బి.పి. ప్రాముఖ్యత,డి. హెచ్.ఈ.డబ్ల్యూ. ప్రాముఖ్యత,బాల్య వివాహ ముక్తు బారత్,లింగ సమానత్వం,మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, పోక్సో ఆక్ట్ మొదలగు విషయాల పైన అవగాహన కల్పించారు.ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు 181,100,1098,1930,14567 లకు కాల్ చేసి తెలియజేయాలన్నారు.ఈ నంబర్లు రోజులో 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ఫిర్యాదు చేసిన గంటలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


Protium

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం,
ఆఫీస్: ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకముగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. లాంఛనముగా స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| **1. GS035LAP2396764** **2.**(ఎ) కోడం ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ రమా దేవి కోడం, (బి) రమా దేవి కోడం, (సి) బిక్షపతి కోడం, **అందరి చిరునామా:** 45-7-1304 ప్రగతి ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గొర్రెకుంట, హనుమకొండ, వరంగల్ అర్బన్ తెలంగాణ 506013. **మరియు MOTD చిరునామా:** ఇం.నం. 45-7-1373/1/ఎ/1, సర్వే నం. 489, గొర్రెకుంట రెవెన్యూ గ్రామం, గీసుగొండ మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, పిన్ కోడ్: 506013. **మరియు నివాసం:** 46-8-726/a, శ్రీనివాస్ కాలనీ, శుభం గార్డెన్స్ వెనుక, 100' రోడ్డు, ఎనుమాముల గ్రామం వరంగల్ తెలంగాణ 506013. | **4. తేది: 10-సెప్టెంబర్-2024** **5. 10-సెప్టెంబర్-2024 నాటికి రూ. 1,02,50,431.2/-** (రూపాయలు ఒక కోటి రెండు లక్షల యాభై వేల నాలుగు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు రెండు మాత్రమే) **తేది : 10-సెప్టెంబర్-2024** నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. **6. 04-డిసెంబర్-2024** **7. 10 మార్చి, 2025 నాటికి రూ. 1,03,17,734.52/-** (రూపాయలు ఒక కోటి మూడు లక్షల పదిహేడు వేల ఏడు వందల ముప్పై నాలుగు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు ఉప జిల్లా వరంగల్ రూరల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద గీసుగొండ మండలం గీసుకుంట రెవెన్యూగ్రామం లోని సర్వే నం. 489లో 528.00 చ.గ.లు లేదా 441.47 చ.మీ.ల. విస్తీర్ణంలో ఇం.నం.45-7-1373/ 1/ఎ/1, తోగల గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** దాసరి చంద్రకళ భూమి, **పడమర:** కంది శ్రీనాథ్ భూమి, **ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు. | 9. రూ. 1,15,00,000/- (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షలు మాత్రమే) 10. రూ. 11,50,000/- (రూపాయలు పదకొండు లక్షల యాభై వేలు మాత్రమే) 11.(బిడ్డు పెంపుదల విలువ:రూ.5,000/-) | 12. 11-ఏప్రిల్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 10-ఏప్రిల్-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 26-మార్చి-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి. పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.**


తేది: 13.03.2025, ప్రదేశము: వరంగల్, తెలంగాణ, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున (అధీకృత అధికారి)


## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**మహాదేవపూర్ మార్చి 11(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని మంగళవారం మహాదేవపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ వివరాల మేరకు మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ సమీపంలో నిషేధిత గంజాయి సరఫరా చేస్తూ, తాగుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ ద్విచక్ర వాహనంపై కళాశాల గ్రౌండ్ లోకి వస్తున్న గా వెంటనే ఆ వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా సుమారు 625 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు తెలిపారు. కాగా మండల కేంద్రానికి చెందిన షేక్ లుక్మన్ గంజాయితో దొరికాడని వెంటనే పంచుల సమక్షంలో పంచనామా చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా మహ రాష్ట్రలోని అహరి తాలూకా ఆళ్లపల్లి గ్రామంలో మామాజీ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి అతను కొంచెం తాగి మిగతాది విక్ర యించే వాడని విచారణలో తేలినట్లు ఎస్సై వివరించారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు గంజాయికి అలవాటు పడి జీవితాలను ఖరాబ్ చేసుకో వద్దని అట్లాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై అన్నారు.

## నేడు చలివేంద్రం ప్రారంభం




**మంగపేట, మార్చి 12 (నినాదం న్యూస్) :** మంగపేట మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నేడు (గురు వారం) ప్రారంభించ నున్న ట్లు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి తెలిపారు. గురువారం ఉద యం 10 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా విచ్చేసి చలివేం ద్రాన్ని ప్రారంభించనున్నట్లు మైల జయరాం రెడ్డి తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ( ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు ), కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దా ఎత్తున హాజరుకావాలని మైల జయరాం రెడ్డి తెలిపారు.

## స్వయం పాలన దినోత్సవ వేడుకలు




**మహాముత్తారం, మార్చి 12(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శిరీష మాట్లాడుతూ స్వయం పాలన దినోత్సవం వల్ల విద్యార్థులలో నాయకత్వ పటిమ అభివృద్ధి చెందుతుందని విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడంలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో వారిని ఎలా క్రమశిక్షణలో ఉంచాలో అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. అలాగే వివిధ విషయాల పట్ల ఏకాగ్రతను పెంపొందించుకుంటారని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణ మోహన్, మీన సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**నూతనకల్ మార్చ్ 12 (నినాదం న్యూస్) :** బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్ మండల కేంద్రానికి చెందిన బయ్య సన్నీ యాదవ్ పై కేసు నమోదు చేసిన నూతనకల్ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నా రంటూ ఓ పోలీస్ అధికారి ఫిర్యాదు చేశాడు.దీంతో సన్నీ పై పలు సెక్షన్ల 111(2),318(4), 2000-2008 కింద కేసు నమోదు చేశారు. తక్కువ డబ్బుతో ఎక్కువ సంపాదించవచ్చు అనే కాన్సెప్ట్ తో అప్పులు చేసి మరి ఆన్లైన్ లో బెట్టింగ్ ఆడుతున్నారు.

# పేదలపాలిట మేను.. మెకానిక్ శ్రీను

- ఆపన్నులకు అండగా,అందరివాడుగా
- కుల,మతాలకతీతంగా ఆర్థిక సహకారం
- సీనియర్ ఎన్టీఆర్ వేషధారిగా అందరి ప్రశంసలు





**వనపర్తి ప్రతినిధి, మార్చి 12 (నినాదం) :** వృత్తికి మెకా నిక్ అయినా ఆలోచన ల్లో మాత్రం అరుదైన వ్యక్తిత్వం. రక్తసంబంధీ కులే బందాలను విస్మరి స్తున్న నేటి సమా జంలో ఆపదలోని నిరుపేదలకు ఆయ నో ఆత్మబం ధువు. కోవిడ్ వంటి డిజాస్టర్ లోనూ బాధితులు,పేదలకు అన్నీ తానై అండగా నిలిచారు. కులం,మతమనే విభే దాలకు ఆయన వద్ద ఏమాత్రం తావుం డదు. మానవసేవే మాధవ సేవ అనే మాటకు తార్కానంగా నిలుస్తూ సామాజిక బాధ్యతలో అందరి మన్ననలు పొందుతు న్న వనపర్తికి చెందిన మెకానిక్ శ్రీను పై 'నినాదం' ప్రోత్సాహక ఓ చిరు కథనం.

**బీదలకు బాసటగా,బాధల్లో బంధువుగా..**

నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ కుల, మత భేదం లేకుండా ఆర్థిక సహాయ సహకారం అందిస్తున్న మెకానిక్ శ్రీను అందరికి ఆదర్శంగా నిలిచారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో నివాసముంటున్న ఈయన ఆయిల్ ఇంజన్ మెకానిక్ గా అందరికీ సుపరి చితుడు. ప్రజలం దరికీ అందుబా టులో ఉండి సేవలు అందించే తత్వాన్ని అలవర్చుకున్నారు. పేదల కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరిలో ఒకరిగా నిలిచారు. కోవిడ్ కష్టకాలం లోనూ ఆయన ప్రజలకు చేసిన సేవలు అమోఘమని పలువురు ప్రశంసి స్తున్నారు. కరోనా సమయంలో పేద ప్రజ లకు నిత్యవసర సరుకులు, పండ్లు, ఫలహారాలు అందించి వారికి అండగా నిలిచారు. కోవిడ్ తో మృతి చెందిన వారికి అన్నీ తానై అంత్యక్రియలు నిర్వ హించి తన మానవ త్వాన్ని చాటుకు న్నారు. వారికి అండగా ఉండి నేనున్నా నంటూ భరోసా కల్పించారు. దీంతోపాటు సినీ నటుడు నందమూరి తారక రామా రావు అభిమానిగా మారి మెకానిక్ శ్రీను సీనియర్ ఎన్టీఆర్ గా ఎన్నో పాత్రలు పోషించి తనదైనశైలిలో ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన నటనతో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకు న్నారు. అతని పాత్రను చూడడానికి పట్టణ ప్రజలు గంటల తరబడి ఎదురుచూసేవారు. మెకానిక్ శ్రీను అంటేనే సీనియర్ ఎన్టీఆర్ గా పట్టణంలో పేరుంది. తన సొంత ఖర్చులతో వనపర్తి పట్టణంలో సీనియర్ ఎన్టీఆర్ డ్యాన్స్ గ్రూపు పేరు మీద ఎన్నో డ్యాన్స్ ప్రోగ్రా ములు ఏర్పాటు చేశారు. వివిధ పాత్రలు పోషించే వారిని తన సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాల నుండి పిలిపించుకొని వనపర్తి లో డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాంల ద్వారా ప్రజలు ఎంతో వినోదం, ఆహ్లాదం పొందారని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరంపర ఇప్పటికీ ఆయన కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అతని దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తూ అందరి మన్ననలను పొందుతున్నాడు. ప్రజల సేవ కోసం ప్రతినిత్యం పరితపించే వ్యక్తి మెకానిక్ శ్రీను అని పలువురు చర్చించుకుంటున్నారు. పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందించడంలో ఉన్న ఆనందం ఎందులోనూ లేదని మెకానిక్ శీను తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు








## పొంచి ఉన్న ప్రమాదం

- పట్టించుకోని ఆర్అండ్బీ అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రయాణికులు





**మంగపేట, మార్చి 12 ( నినాదం న్యూస్ ) :** బూర్గంపహాడ్ ఏటూరునాగారం ప్రధాన రహదారిలో ములుగు జిల్లా మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్టు నుండి కమలాపురం జీడివాగు వరకు ఉన్న రహదారి పలు చోట్ల గోతుల మయంగా మారింది. గంపోనిగూడెం బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద కల్వర్టుకు అటూ ఇటూ పెద్ద గోతులు ఏర్పడి లోయలను తలపిస్తున్నాయి. దీంతో కల్వర్టు వద్ద ప్రమాదభరితంగా మారింది. అయినా ఆర్.అండ్.బీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడాన్ని పలువురు ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ ప్రధాన రహదారి వెంట నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కల్వర్టు వద్ద ఏర్పడిన గోతులను పూడ్చడంలో ఆర్.అండ్.బీ అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గోతులను పూడ్చకపోవడంతో రహదారిపై ప్రయాణించే వాహనాలు, వాహన చోదకులు కల్వర్టులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఆర్.అండ్.బీ అధికారులు స్పందించి కల్వర్టు వద్ద ప్రమాదకరంగా ఉన్న గోతులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.


## గంజాయి విక్రేత అరెస్ట్

- 12.765కిలోల గంజాయి స్వాధీనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి శివారులో గంజాయి విక్రేతను పోలీసులు పట్టుకున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన గణేష్ ఠాకూర్ అను వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా ఘన్పూర్ మండలం చెల్పూరు గ్రామంలో రైస్ మిల్ లో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. అయితే గుమాస్తాగా పని చేస్తే వచ్చే జీతం డబ్బులు సరిపోక అధిక మొత్తంలో డబ్బు సంపాదించిన ఆశతో విశాఖపట్నం మారుమూల ప్రాంతాల నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి మహాముత్తారం మండలం పరిసర గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు రాగా పోలీసులకు అందిన ముందస్తు సమాచారంతో మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తన సిబ్బందితో కలిసి యామాన్ పల్లి గ్రామ శివారులో చెరువు వద్ద అతన్ని పట్టుకొని తనిఖీ చేయగా 12 కిలోల 765 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయిని సీజ్ చేసి గణేష్ ఠాకూర్‌పై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నదే జిల్లా ఎస్పీ లక్ష్యమని, ఇందులో బాగంగానే తాము పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. యామన్‌పల్లిలో పట్టుబడి వ్యక్తి గతంలో ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి జైలుకు పంపించగా బెయిలుపై ఇటీవలే బయటికి వచ్చి మళ్లీ అదేవిధంగా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడని ఆయన తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని సరఫరా చేసిన కలిగి ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాటారం సిఐ నాగార్జున రావు, సిసిఎస్ ఎస్ఐ భాస్కర రావు, అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడుతున్న కాంగ్రెస్



**నర్సంపేట, మార్చి 12(నినాదం) :** నర్సంపేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. నర్సంపేట పట్టణం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో పెద్ది మాట్లాడారు.సామాన్యుడు కి న్యాయం అందడం లేదని ,తప్పుడు కేసులు పెడుతూ భయపెడు తున్నారన్నారు.పోలీస్ అధికారులు,కొత్త సిపి,డీసీపీ,కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరగుతున్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చెయ్యాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాలకు రెవెన్యూ,మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడం తోనే మంగళవారం రోజు జరిగిన రెండు సంఘ టనలే నిదర్శనమన్నారు.13 మార్చి వరకు స్టేటస్ కో ఉన్న కూడా ఎందు కు పటించించుకోలేదన్నారు.చాలా కాలం నుండి నర్సంపేటలో నివాసం ఉంటున్న పేద ప్రజల భూములపైన లోపాలను ఎత్తి చూపి భూ కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ మాధవరెడ్డి గ ప్రజల పక్షాన నిలబడాలని, అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని పెద్ది సూచించారు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంస్ ఛైర్మన్, ఆర్ఎసెస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, మాజి మార్కెట్ ఛైర్మన్, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..


## ఎండుతున్న వరి పొలం..

- రైతు పడరాని పాట్లు



**నూతనకల్ మార్చ్ 12నినాదం న్యూస్ ) :** అడుగంటిన భూగర్భజ లాలు.. రాత్రి పగలు తేడా లేకుండా వచ్చి పోయే కరెంటు.. కాలిపోతున్న మోటార్లు.. ఎండుతున్న పంట చేన్లు.. మండల పరిధిలోని టిక్యతండా గ్రామం సింగ్యతండా ఆవాసం రమావత్ బీచ్య ఆరుగాలం కష్టపడి పండించిన వరి పొలాలు కండ్ల ముందే నీళ్ళందక ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు ఎండిపోతుండడంతో పంట పొలాలను చూసి రైతు కన్నీళ్లు కారుస్తూ ఆ రైతు అరిగోస పడుతున్నాడు. బోర్ల నుంచి నీళ్ళు రావడం లేదు దీంతో పంటను కాపాడుకోవడానికి రైతు భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు. రెండు ఎకరాల పంటను కాపాడుకునేందుకు ప్రతిరోజు రూ వేలు ఖర్చు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని తోలించుకుంటున్నాడు రాత్రింబవళ్లు ట్యాంకర్ తో నీళ్లు పోస్తూ వరి చేనును బతికించుకునేందుకు నీటిని పెడితేనే పంట చేతికొచ్చే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు.

## నూతన వధూవరులను ఆశీర్వవదించిన డా.గోగుల రాణా



**నర్సంపేట, మార్చి 12(నినాదం):** నర్సంపేట పట్టణం సిటిజెన్స్ క్లబ్ లో బుధవారం మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చెందిన అశ్విని-రాకేష్, గీతిక-గణేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వదూవరులను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా యువ మోర్చ నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్ గౌడ్, ఎర్ర రాజు, బాణోత్ రాజేందర్, బాణోత్ రమేష్, సన్నిహితులు సైపా సురేష్, బాధం రంజిత్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పొదిల్ల రాంచందర్, సామల ప్రవీణ్, పార్టీ నాయకులు, సన్నిహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సమస్యలను..
# అసెంబ్లీలో ప్రస్తావించాలి



**అల్వాల్. మార్చి 12( నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు విషయములో అసెంబ్లీలో ప్రస్తావించాలని మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, మురుగేష్ ఢిల్లీ పరమేష్, డోలి సుధీర్, వెంకన్న ,సంతోష్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఘనంగా వెల్‌నెస్ సెంటర్ వార్షికోత్సవం



**అల్వాల్, మార్చి 12 (నినాదం న్యూస్):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని రాజీవ్ వీకర్ సెక్షన్ లో జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వెల్నెస్ సెంటర్ వార్షికోత్సవ సందర్భంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ పిఓ మదన్మోహన్ హాజరైనారు. ఈ సెంటర్లో బీపీ షుగర్ థైరాయిడ్ వంటి రుగ్మతల నుండి ఉపశమనం పొందచ్చని ఆహార నియమాల వల్ల బరువు తగ్గడం ఆరోగ్యంగా ఉండడం జీవన విధానం వలన ఎందరికో జీవితాల మీద ఉపయోగపడుతుందని తెలియపరిచారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ అర్బన్ లైఫ్ ను ఆస్వాదించాలని పేర్కొన్నారు. తదనంతరం భ్రమరాంబిక మల్లికార్జున మహిళా మండలి వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. మహిళలను శాలువలతో సత్కరించారు. ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి యాదవ్, శారద, మంజుల, నీతా గ్లోరీ షీలా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు



**అల్వాల్, మార్చి 11 (నినాదం న్యూస్):** సోమవారం కుత్బుల్లపూర్ గాంధీ నగర్ లో శివాలయంలోగుర్తుతెలియనివ్యక్తులు ప్రవేశించి శివాలయంలోని శివలింగ న్ని కాళ్ళ తో తొక్కుతూ శివలింగం పానవట్టం పై నిలబడి హిందూ దేవుళ్ళ కించ పరిచేల వ్యవహరించినతీరుపైనిరసనగళం విప్పిన అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టు చేసి అల్వాల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమం లో స్థానిక బిజెపి నాయకులు అజిత్ సాయి, తూప్రాన్ లక్ష్మణ్, మల్లికార్జున్ గౌడ్, మోయి సుజాత, ప్రదీప్,అనిల్,సుదీర్, ఆనంద్,రాకేష్,రవి కిరణ్, మోగి ,పద్మిని, గౌడ్,చరణ్,సుజాత,అనిల్ రాజ్,పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

- సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా



**చేవెళ్ల, మార్చి12 (నినాదం న్యూస్):** ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి అలీ దేవేందర్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినా బాద్ పట్టణ కేంద్రంలోని డిప్యూటీ ఎమ్మార్వో కు సిపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదల కోసం నిర్మించారని పేదలకు ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది సరి అయింది కాదన్నారు. స్థానిక ఎమ్మార్వో గారు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ సప్లై, మంచినీటి సదుపాయం కల్పించాలని అన్నారు పేదల కోసం నిర్మించిన ఇళ్లను పేదలకు కేటాయించకుండా జాప్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు కాబట్టి ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్,సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు ప్రభుదాస్,అరుణ్ కుమార్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మండల అధ్యక్షులు గోపాల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గిరిజనుల రిలే దీక్ష

- మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు



**చేవెళ్ల, మార్చి 12 (నినాదం న్యూస్):** కొండకల్ తండా గిరిజనుల 61వ రోజుకు చేరుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని కొండకల్ తాండ గిరిజనుల రిలే నిరాహార దీక్ష బుధవారం 61 రోజుకు చేరుకుంది. ఈ దిశకు సిపిఎం పార్టీ నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా లేక నియంతృత వ్యవస్థ ఉన్నదా అని ప్రశ్నించారు పేదలు గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుని బతుకుతున్నటువంటి గిరిజనుల భూములు అపర్ణ ,గ్రీన్ మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీలు, విక్రం రెడ్డి లాంటి భూస్వాములు కబ్జా చేస్తా ఉంటే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం బాధాకరమని అన్నారు అపర్ణ రియల్ ఎస్టేట్ కంపెనీ 217 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే ఏమీ చేయలేని రెవెన్యూ అధికారులు, అదే పేదవాడు 60 గజాల కోసం గుడిసె వేస్తే రాత్రికి రాత్రి వందల మంది పోలీసులతో వచ్చి వారి గుడిసెలను తొలగించడానికి పాల్పడుతున్నారు పేదవాడికి ఒక న్యాయం బలిసిన వాడికి ఒక న్యాయం ఉంటుందా ఇప్పుడున్న ప్రభుత్వాలు ఇవి పేదల ప్రభుత్వాలు కావని బడా భూస్వామ్య పెట్టుబడిదారుల ప్రభుత్వాలు అని అన్నారు కొండకల్ తాండ గిరిజనులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, కొండకల్ తాండ గిరిజనులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్‌కార్డులు

ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, మార్చి 12 (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అర్హులైన వారికీ నూతన తెల్ల రేషన్ కార్డు దారులకు బియ్యం పంపించేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాధవ్ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, ముడిమల పీ ఎస్ ఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి మల్లేష్ సీనియర్ నాయకులు మరిపల్లి కృష్ణారెడ్డి గుండాల రాములు మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి షాబాద్ దర్శన్ ఎమ్మార్వో కృష్ణయ్య లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొంతెండుతోంది మహాప్రభో..

- వేసవికి ముందే తాగునీటి సమస్య

**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 12 (నినాదం న్యూస్):**

ఇంకా వేసవి ఆరంభం కానేలేదు. ఎండలు ముదరనే లేదు. కానీ, అప్పుడే గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో నీటి సమస్య మొదలైంది. నాలుగైదేండ్లుగా లేని నీటి సమస్య మళ్లీ ఇబ్బంది పెడుతున్నది. పది, పదిహేను రోజులుగా ప్రజలు నల్లానీరు ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. గత పది రోజుల నుండి నీటి సరఫరా ఆగిపోవడంతో ట్యాంకర్ల కోసం పడిగాపులుగాస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముందు




పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని మదారం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# కాలనీలలో కార్పొరేటర్ పర్యటన



**అల్వాల్, మార్చి 12 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్తీ లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జలమండలి అధికారులు కలిసి పర్యటించారు. ముఖ్యంగా అంతర్గత రోడ్లను పూర్తి చేయాలని త్రాగు నీటి సరఫరా మెరుగుపరచాలని, డ్రైనేజీ వ్యవస్థలను పునరుద్ధించాలని కాల నివాసులు కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. ముఖ్యంగా .వృధాగా పోతున్న నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు అధికారులకుతెలియపరిచారు. కాలనీ సమస్యలు అతి తొందరలో పరిష్కరిస్తారని, మౌలిక వసతులను కల్పించుట తన ధ్యేయమని కాలనీవాసులకు తెలిపిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్, జలమండలి శేఖర్, రాజు బస్తీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





- ప్రతిభావంతులైన మహిళా అధికారులు సిబ్బందికి ఘన సన్మానాలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి12(నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ స్వర్ణలత ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ హరిప్రియ, లీగల్ ఆఫీసర్ చంద్రావతి అతిథులుగా హాజరైనారు. జిల్లా వ్యాపితంగా ప్రతిభావంతులైన మహిళా అధికారులను, సిబ్బందిని ఘనంగా సన్మానాలు చేశారు. మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అన్ని మండల కేంద్రాల్లో పని చేస్తున్న మహిళా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌కు కేంద్ర ప్రభుత్వ నిధులేవి.?






- బోర్డు పరిధిలో ప్రజలకు అనేక సమస్యలు
- తాము రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్న అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది
- కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి12(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ పరిధి ప్రజల సమస్యలపై బోర్డు కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే చర్చించారు. బోర్డ్ పరిధిలో చేయాల్సిన పలు ప్రజా సమస్యలపై బోర్డు ప్రెసిడెంట్ బ్రిగేడియర్ నన్జుండేశ్వర, సీఈఓ మధుకర్ నాయక్, డిప్యూటీ సీఈవో పల్లవి, నూతనంగా ఎన్నికైన సివిల్ బోర్డు మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ తదితరులతో చర్చించారు. ముఖ్యంగా సాయిబాబాఅర్ట్స్, 108 బజార్, చిన్న కమేలా, సెంట్రల్ బక్రీ ప్రాంతాలలో సరైన రోడ్ లు, మంచినీటి సౌకర్యం, బోర్వెల్ లేవని కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేదని ఎమ్మెల్యే బోర్డు సమావేశంలో లేవనెత్తారు. తాను ఎమ్మెల్యే కాకముందు నుంచి పోరాడుతున్న ఇప్పటికీ ఈ సమస్యలు అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి నిధులు కేటాయిస్తే పనులు పూర్తి చేస్తామని అంటున్నారని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములలో పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడానికి నిబంధనలు ఒప్పుకోవని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ ఫండ్స్ లోనే ఈ పనులకు ప్రయారిటీ కల్పించాలని ఆయా ప్రాంతాల్లో తక్షణమే టాయిలెట్లు నిర్మించి మహిళలకు ఆత్మగౌరవంతో బ్రతకడానికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకి రావలసిన 900 కోట్ల రూపాయల సర్వీస్ ఛార్జ్‌లో క్యాలిక్యులేషన్ మిస్టేక్స్ ఉన్నాయన్న పేరుతో మొత్తం నిధులను ఆపడం సరికాదన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడం, కేంద్రం కంటోన్మెంట్‌కు ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో కేవలం కంటోన్మెంట్ కు వచ్చే రెవెన్యూ మీద ఆధారపడడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధోబి ఘాట్ స్థలంలో నిర్మించ తలపెట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం అవసరం అయినా ఎ ఓయు పైన ఎమ్మెల్యే బోర్డు సమావేశంలో చర్చించారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి..
# 15% నిధులు కేటాయించాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ యాదవ్ డిమాండ్

**చేవెళ్ల, మార్చి12 (నినాదం న్యూస్):** బడ్జెట్లో వివిధ రంగానికి 15% నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను చెల్లించాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్ర మహిపాల్ యాదవ్ అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేవెళ్ల నగరశాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్



చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, శివ, సంధ్య, పూజిత పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీకి హాజరైన బిఆర్ఎస్ అధినేత, శాసనసభ పక్ష నేత కెసిఆర్ తెలంగాణ శాసనసభ బి ఆర్ ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ నియోజక శాసనసభ్యులు కేపీ వివేకానంద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమ్‌నాయక్‌కు ఘన సన్మానం



**మహేశ్వరం, మార్చి 12 (నినాదం న్యూస్):** తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగ సంఘ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రేమ్‌నాయక్‌కు ఆమనగల్లు బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. మొట్టమొదటిసారిగా ఆమనగల్లు విచ్చేసిన ప్రేమ్ కు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు ఏబీవీపీ పూర్వ విద్యార్థి నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ బంజారా గిరిజన ముద్దుబిడ్డ సోదరుడు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ ఉద్యోగ సంఘ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా భారీ మెజార్టీతో విజయం సాధించిన ప్రేమ్ నాయక్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఫైటర్, సిద్ధాంతానికి కేరాఫ్, నిత్యా ఉల్లాసంగా ఉండే వ్యక్తి ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, నాగర్ కర్నూల్ కో కన్వీనర్ రవి రాథోడ్ నరేంద్ర రాథోడ్, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ నెంబర్ లక్ష్మణ్, బాలు, భాస్కర్, ఆనంద్, లక్ష్మణ్, శ్రీనివాస్, నారి, మల్లేష్,బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీల అభివృద్ధికి..
# ఐదు వేల కోట్ల నిధులు కేటాయించాలి

- యుఎస్ఎఫ్ఐ నేత చంద్రకాంత్ డిమాండ్



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని 15 యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని యు ఎస్ ఎఫ్ ఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో 5000 కోట్లు కేటాయించాలని ఆయన పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలో బోధన కోసం ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతోపాటు బోధ నేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను సుదీర్ఘకాలం కొనసాగిస్తున్నారని ప్రభుత్వానికి తెలిపారు. ల్యాబ్ పరికరాలు ,హాస్టల్స్, మెస్, స్పోర్ట్స్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రకటనలో వివరించినట్లు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రతి పీహెచ్డీ విద్యార్థికి నెలకి 25000 ఫెలోషిప్ అందించాలని, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరారు.

# రైతులకు నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించాలి

## - జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ఖమ్మం, మార్చి11( నినాదం న్యూస్):** రైతులకు అవసరమైన నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. బుధవారం ఖమ్మం నియోజకవర్గం పరిధి లోని రఘునాధపాలెం మండలం వివి పాలెం రైతు వేదిక నందు ఖమ్మం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ (దేశీ) ప్రోగ్రాం కు జిల్లా వ్యవసాయ అధి కారి ధనసరి పుల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లా డుతూ జిల్లాలో ఈ శిక్షణకు హాజరవుతున్నటువంటి విత్తన పురుగు మందుల ఎరువుల డీలర్లు యొక్క శిక్షణను సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులకు నాణ్యమైన సేవలను అందిస్తూ నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేందుకు దోహదం చేయాలని అదేవిధంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సుస్థిర వ్యవసాయ అభివృద్ధి సాధించేటట్లు చూడవలసిన బాధ్యత ఎరువుల పురుగుమందుల విత్తనాల డీలర్ల పై ఉందని సూ చించడం జరిగింది. అదేవిధంగా ఆత్మ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ అభి మన్యుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ యొక్క శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా రెండు బ్యాచుల గా 80 మందికి శిక్షణ అందించి వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో డివిజన్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.


**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం,
ఆఫీస్ : ది వెస్టర్న్ ఎక్స్ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకముగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ అస్తులు **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. మేము వెబ్సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. లంచనప్రాయముగా స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS045EEL276500 2.(ఎ) నరేష్ డైరీ ఫామ్ దాని యజమాని ద్వారా నరేష్ యాదల, (బి) నరేష్ యాదల, (సి) యదుల బిరమ్మ. అన్ని చిరునామాలు ఈ క్రింది చిరునామాలో ఉన్నాయి: ఇం.నం. 12 15 306 మాణికేశ్వర్ నగర్, ఒయూ క్యాంపస్ సర్కిల్, హైదరాబాద్, తెలంగాణ-500007 మరియు నిజామాబాద్ జిల్లా-503230, తెలంగాణ, నిజామాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనమైన బోర్గావ్ (పి) గ్రామం, గ్రామపంచాయతి పరిధిలో ముగ్పాల్ మండలం, బోర్గావ్ (పి) గ్రామం వద్దగల సర్వే నం. 254/ఏలో మున్సిపల్ నం. 4-54 భాగము కలిగి ఉండి ఖాళీ స్థలంతో గల ఆర్సిసి రూఫ్ నివాస గృహము గ్రౌండ్ ఫ్లోర్, మరియు డి.నం. 4 54 బోర్గావ్ (పి) నిజామాబాద్-503230, తెలంగాణ. | 4. తేది: 15-జూలై-2024 5. 15-జూలై-2024 నాటికి రూ. 2337616.7/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల పదహారు మరియు పైసలు ఏడు మాత్రమే) తేది: 15-జూలై-2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 08-అక్టోబర్-2024 7. 10 మార్చి, 2025 నాటికి రూ. 2364344.63/- (రూపాయలు ఇరవై మూడు లక్షల అరవై నాలుగు వేల మూడు వందల నలభై నాలుగు మరియు పైసలు అరవైమూడు మాత్రమే) | నిజామాబాద్ రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల విలీనమైన బోర్గావ్ (పి) గ్రామం యొక్క గ్రామపంచాయతి పరిధిలో జిఫెఆర్సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 880.87 చ.గ.లు, మొత్తం 351.33 చ.గ.లలో 175.66 చ.గ.లు లేదా 146.85 చ.మీ.ల. భూమి అవిభాజ్యావాటాతో నిజామాబాద్ జిల్లా ముగ్పాల్ మండలం, బోర్గావ్ గ్రామం వద్దగల సర్వే నం. 254/ఏలో మున్సిపల్ నం. 4-54 భాగముదా ఉండి ఖాళీ స్థలంతో ప్రస్తుతం ఆర్సిసి రూఫ్ గ్రౌండ్ఫ్లోర్ మాత్రమే గల నివస గృహము గల ఉన్న ఆస్తి గల భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 24'-0" రోడ్డు **దక్షిణం:** జిపి నం. 4-54 యొక్క మిగిలిన భాగము, **తూర్పు:** 9'-00" కామన్ ప్యాసేజ్, **పడమర:** బెండ్ల లింగయ్య మరియు ఇతరుల ఇల్లు. | 9. రూ. 24,00,000/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షలు మాత్రమే) 10. రూ. 2,40,000/- (రూపాయలు రెండు లక్షల నలభై వేలు మాత్రమే) 11.(బిడ్డు పెంపుదల విలువ:రూ.5,000/-) | 12. 11-ఏప్రిల్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 10-ఏప్రిల్-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 26-మార్చి-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డరు సంప్ర॥ శ్రీ నితేష్ డి. పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 13.03.2025, ప్రదేశము: హైదరాబాద్, తెలంగాణ, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున. (అధీకృత అధికారి)


# ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్) :** జిల్లా విద్యాశాఖ అధికారికి కలిసి విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్న ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ విద్యాసంస్థల (ఆరావళి క్యాంపస్) మీద చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాంలు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై డిఈఓ సానుకూలంగా స్పందించి వెంటనే ఆదేశాలను జారీ చేస్తాన ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సుభొద్, నవీన్ కృష్ణ, కుషాల్ ,దినేష్, రంజిత్, రాజు పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాలతో పాదయాత్ర



**ఆళ్లపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్) :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రామాలయం నుండి, భద్రాచలం శ్రీ రామ సన్నిధి వరకు, మొత్తం 90 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, మార్చి 14 కోటి తలంబ్రాల కార్యక్రమంలో, వివిధ మండలాల్లో వివిధ జిల్లాలో వివిధ రాష్ట్రాలు, అందరూ కోటి తలంబ్రాలు కలపడం జరుగుతుంది, రాముడి సన్నిధిలో, ఈ యొక్క గోటి తలంబ్రాలను ఏప్రిల్ 6 శ్రీ సీతా రాముల వారి కళ్యాణానికి తలంబ్రాలుగా ఉపయోగించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో పాదయాత్ర చేసే భక్తులు, పానుగంటి వెంకటేశ్వర్లు, గుండెబోయిన రామకృష్ణ, కసనబోయిన బన్నీ, యాసారపు వైకుంఠం, పూనెం రమేష్, గొగ్గెలలక్ష్మయ్య, కుంజ ఎర్రయ్య, ఊకే చందు, చింత నరసింహారావు, తాటి సందీప్, ఇరప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖ కార్యాలయంలో ఏసిబి ఆకస్మిక తనిఖీలు

## - 14 ఆర్సీలతో, మూడు డ్రైవింగ్ లైసెన్స్ పట్టుబడిన ఎజేంట్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్ )**

నిజామాబాద్ రవాణా శాఖ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలతో ఉరుకులు పరుగులు పెట్టించారు. రవాణా శాఖాధికారులు దళారులతో కుమ్మకై సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇటీవల కాలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లు,లారీలపై జరిమానా విధించడంలో ఏజంట్ల ద్వారా వసూళ్ళ కార్యక్రమం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో రవాణా శాఖ అధికారులు రహదారులపై తనిఖీల పేరుతో ముక్కుపిండి వసూల్ చేస్తున్నారన్న వాదనలు ఉన్నాయి. ఈ కారణంతో బుధవారం నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు రాగానే దళారులు తోకముడిచారు. అధికారులు వస్తూనే రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో చెనల్ గేట్ మూసివేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ అనే ఏజంట్ వద్ద 14 ఒర్జినల్ టూవీలర్ బైక్ ఆర్ సీలు, మూడు డ్రైవింగ్ లైసెన్స్ లు దొరికాయి. అతని వద్ద రూ.27 వేల నగదు లభించింది. అయితే అధికారులెవ్వరు లంచాలు తీసుకుంటూ




పట్టుబడకపోవడం విశేషం. అతని వద్ద దొరికిన డ్రైవింగ్ లైసెన్స్ లు,ఆర్ సీల గురించి ఆరా తీశారు. ప్రత్యేక కోడ్ ద్వారా డబ్బుల వసూళ్ళ కార్యక్రమం జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ విషయంలో ఏయే అధికారికి ఎంత ముడుపులు అందుతున్నాయి. ఏజంట్ల నియామకం గురించి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఏసీబీ అధికారులు ప్రకటించారు.

# నిరుపేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి

## - తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ.ఖాదర్ షాష డిమాండ్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంల పవిత్ర మాసమైన రంజాన్ ను పురస్క రించుకొని నిరుపేద ముస్లీం లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ పాష డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మాట్లాడారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మజీదులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, రంజాన్ మాసంలో మజీదులకు ( ముస్తాబ్ ) చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మజీదులకు ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాట్లు చేయాలని అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీల యువతీ యువకులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని కోరారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు అన్ని రంగాల్లో రుణాలు అందే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీను ఓట్లకు మాత్రమే వాడుకోకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు ప్రతి నెల వేతనాలు ఇచ్చేదని, గత మూడు నెలలుగా వారికి వేతనాలు ఇవ్వలేదని వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫాలను వెంటనే పంపిణీ చేయాలని, మసీదులలో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు యండి.చాంద్ పాష, మహబూబ్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**దమ్మపేట, మార్చి 12(నినాదం న్యూస్):** దమ్మపేట మండలా నికి చెందిన బైక్ మెకానిక్ భాను భార్య కోకిల ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వాతనేని వరప్రసాద్, కాంగ్రెస్ యువ నాయకులు సాయిల నరసింహారావు(నర్సి) బుధవారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించారు. కోకిల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దమ్మపేట, మార్చి 12(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో ఫీడర్ నందు లైన్ మరమ్మతుల నిమ్మితం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో పెద్ద గొల్లగూడెం పరిధిలో రైతులు, విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**ఖానాపురం మార్చి12 ( నినాదం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళా వారి పేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నీలం అరుణ, అలువాల బిక్షపతి , ఆంగోతు హుస్సేన్ యాప రంజిత్ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ స్వయం పరిపాలనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుగా మారి బోధించడం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా భూక్య శ్రావణి ఎంఈఓ గా గూగుల్ అవుతూ సిరి ఉపాధ్యాయునిగా వైష్ణవి నిహారిక యమున రష్మీ శ్రీ చంద్ర శ్రేయస్వీ ఉపాధ్యాయులుగా శివ షారుణ్ పావుల్ పీటీలుగా విష్ణువర్ధన్ ప్రణీత్ పాల్గొన్నారు. అనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలి
- వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలి
- సిపిఐ(ఎం) ఆద్వర్యంలో వందల సంఖ్యలో ప్రజలు మున్సిపాలిటీ వద్ద మహా ధర్నా



**వైరా మార్చ్ 12 (నినాదం న్యూస్)** సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎర్రదండు పోరుబాట పట్టారు. సిపిఐ (ఎం)వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి మున్సిపాలిటీ పరిధిలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం,బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో బారీగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని,ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని, కాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుద్యం మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కమిషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ వేణు మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబొయన నాగేశ్వరావు, దిగ్గి కృష్ణ, మచ్చ మణి, తోట నాగేశ్వరావు,చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి భత్తిరన్న, అనుమోలు రామారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి, మల్లెంపాటి రామారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, మల్లెంపాటి ప్రసాదరావు, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్ ):** ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లోను సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డివోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

## - గద్దెలపై కొలువు తీరిన బొమ్మల వారి ఇలవేల్పు శ్రీ సమ్మక్క సారక్క

**ఆళ్లపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):**

గిరిజనుల ఆరాధ్య దేవతలైన బొమ్మల వారి ఇలవేల్పు శ్రీ సమ్మక్క సారక్క జాతర ఆళ్లపల్లి మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామపంచా యతీ సందిబంధం గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే ఆది పరాశక్తి శ్రీ సమ్మక్క సారక్కల జాతర మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఆలయం వద్ద పూజారులు మండే మెలుగు కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం జాతర సందర్భంగా ఆళ్లపల్లి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవకు స్వగ్రామమైన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ క్రీడలు యూత్ పిల్లల ఉత్సాహం పెంచేందుకు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఆదివాసీలు వివిధ పండుగలను జరుపుకుంటారని గిరిజనుల పండుగలు ఐక్యతకు ప్రతిరూపం ఎంతో సందడిగా ఉంటాయన్నారు. అపురూపం ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కట్టు బాట్లతో జీవనం అహార్యం గొప్ప ఐక్యత అడవి తల్లి ఒడిలో నిత్యం ఇలా ప్రత్యేక జీవనశైలి ఆదివాసీలకు సొంతం వాళ్ళే దేశానికి మూలవాసులు నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ బొజ్జా, ఆశ్రమ పాఠశాల పిఈటి వార్డెన్ ఈసం రవీందర్, పాయం పాపారావు, పాయం సత్యనారాయణ,



సోలం జనార్ధన్, గ్రామ పెద్దలు బొమ్మల చిన్న గౌరయ్య, గొగ్గెల రమేష్, కొమరం బొర్రయ్య,ఈసం సమ్మయ్య, జోగ సారయ్య, నిర్వహణ కమిటీ సభ్యులు బొమ్మల కనకరాజు, వసంతరావు, రామ చంద్రయ్య, బాబు, రామయ్య, రమేష్, సత్యం, ఏడుల్ల రమేష్, కొమరం నాగేశ్వరరావు, గ్రామయూత్, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఇదేం చేస్తుందిలే అనుకునేరు..

### సిక్రెట్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు

**మన వంటగదిలో సాధారణంగా ఉపయోగించే మసాలా దినుసుల్లో లవంగం ఒకటి.. లవంగాలు మంచి సువాసనతోపాటు ఘాటుగా ఉంటాయి.. ఇవి ఆహార రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.. లవంగాలను శతాబ్దాలుగా భారతీయ, ఆసియా వంటకాల్లో ఉపయోగిస్తున్నారు.. వాటి రుచి, వాసన, ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందాయి. అయితే.. లవంగాలు శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి.. అనేక రకాల శరీర సమస్యలను నయం చేయడానికి ఆయుర్వేదంలో లవంగాల ప్రస్తావన ఉంది.. దీనిని శక్తివంతమైన ఔషధంగా పేర్కొంటారు ఆయుర్వేద నిపుణులు.. లవంగాల చిన్న మొగ్గలను సుగంధ ద్రవ్యంగా మాత్రమే కాకుండా ఆయుర్వేద వైద్యంలో కూడా ఉపయోగిస్తారు. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.**

లవంగాలు వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి.. ముఖ్యంగా శీతాకాలంలో దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. లవంగాలలో విటమిన్ కె, ఫోలేట్, మాంగనీస్, పొటాషియం, బీటా కెరోటిన్ వంటి ఇతర ముఖ్యమైన ఖనిజాలు వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ మూలకాల కలయిక వివిధ శరీర భాగాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది.. ఇంకా అనేక వ్యాధులను నివారించేందుకు ఉపయోగపడుతుంది.

**జీవక్రియ:**

లవంగాలు తినడం వల్ల శరీరంలో జీవక్రియ పెరుగుతుంది. లవం గాలలో లభించే యూజినాల్ వంటి అంశాలు శరీర కొవ్వును కాల్చడంలో సహా యపడతాయి.. ఇది బరువు తగ్గడానికి సహజ నివారణగా పనిచేస్తుంది. లవంగాలలో లభించే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంతేకాకుండా, లవంగాల వినియోగం శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది మరియు గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

**లవంగం నూనె:**

వైద్యశాస్త్రంలో కూడా లవంగం నూనెకు ముఖ్యమైన స్థానం ఉంది. ఆయుర్వేదంలో, లవంగం నూనెను అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. దీని యాంటీ బాక్టీరియల్ యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా, దీనిని పంటి నొప్పి, చిగుళ్ల వాపు, ఇన్ఫెక్షన్ల చికిత్సలో ఉపయోగిస్తారు. లవంగం నూనె ఒక సహజ మత్తు మందు (తిమ్మిరి కలిగించే ఏజెంట్) లాంటిది.. ఇది పంటి నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది కడుపు పూతలను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది. లవంగం నూనె తీసుకోవడం వల్ల జీర్ణవ్య వస్థ ఆరోగ్యంగా ఉంటుంది.. కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర:**

లవంగాల వల్ల కలిగే మరో ప్రయోజనం ఏమిటంటే.. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎలుకలపై నిర్వహించిన ప్రయోగాలలో, లవంగం సారం ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. ఈ పరి శోధన లవంగాల వినియోగం మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందని రుజువు చేస్తుంది.

**క్యాన్సర్:**



క్యాన్సర్‌కు వ్యతిరేకంగా లవంగాల ప్రయోజ నాలపై కూడా పరిశోధనలు జరిగాయి. లవంగా లలో లభించే మూలకాలు కణాలకు జరిగే నష్టాన్ని తగ్గిస్తాయని, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిం చడంలో సహాయపడతాయని అనేక పరిశో ధనలు చూపిస్తున్నాయి. లవంగం సారం అనేక రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మ దిస్తుంది.. క్యాన్సర్ చికిత్సలో కూడా సహాయపడుతుంది. పెద్దప్రేగు, రొమ్ము, ఇతర రకాల క్యాన్సర్ కణాలకు వ్యతిరే కంగా లవంగం సారం ప్రభావవంతంగా ఉంటుందని నిరూపించబడింది.

**కాలేయ ఆరోగ్యం:**

దీనితో పాటు, లవంగాల వినియోగం కాలేయ పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. లవంగాలలో లభించే యూజినాల్ కాలేయానికి మేలు చేస్తుంది.. కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. దీని వినియోగం కాలేయ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.. కొవ్వు కాలేయం సిర్రోసిస్ లక్షణాలను తగ్గిస్తుంది.

### లవంగాల ప్రయోజనాలు

**లవంగాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.. కానీ దాని అధిక వినియోగం కూడా కొన్ని హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. లవంగం నూనెలో అధిక మొత్తంలో యూజినాల్ ఉంటుంది.. దీనిని పెద్ద పరిమాణంలో తీసుకుంటే శరీరంపై విషపూరిత ప్రభావాలను చూపుతుంది. ముఖ్యంగా పిల్లలకు లవంగం నూనె మరింత హానికరం. దీనితో పాటు, లవంగం రక్తాన్ని పలుచబరిచే మందులతో కలిపినప్పుడు ప్రమాదకరమైన ప్రభావాలను కలిగిస్తుంది. కాబట్టి లవంగం తినేటప్పుడు అది ఏ ఔషధ వినియోగాన్ని ప్రభావితం చేయకుండా చూసుకోవడం ముఖ్యం.. వైద్యుడు లేదా ఆయుర్వేద నిపుణులను సంప్రదించడం మంచిది..లవంగాలు తినడం వల్ల సహజమైన సురక్షితమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మీరు ఏదైనా వైద్య ప్రయోజనం కోసం లవంగం లేదా దాని నూనెను తీసుకోవాలంటే.. వైద్యుడిని లేదా ఆయుర్వేద నిపుణుడిని సంప్రదించడం మంచిది.**



# ధూమపానం.. జీవితం ఆగమాగం..



**సరదాగా మొదలైన అలవాటు వ్యసనంగా మారితే దానికి బానిసను చేస్తుంది. అది మద్యమైన...సిగరేట్ అయినా...మత్తు పదార్థాలైన ఒక్కసారి అలవాటు అయితే చివరకు ప్రాణాలను హరించే స్థాయికి తీసుకెళ్తుంది. అందులో ప్రమాదకరమైంది ధూమపానం....మొదట హుషారుగా అనిపిస్తూ నెమ్మ నెమ్మదిగా మత్తెక్కిస్తూ చివరకు బానిసను చేస్తుంది. ప్రారంభంలో సిగరెట్ చేతిలో పట్టుకుంటారు....తర్వాత అది తన గుప్పిట్లోకి ప్రాణాన్ని తీసుకుంటుంది. నేటి యువతరం అత్యధికులు తేలిగ్గా వ్యసనపరులుగా మారుతున్నారనే విషయం ఆందోళన కలిగిస్తుంది. సిగరేట్, బీడి, చుట్టలతో పాటు ఇతర పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైనీ, పాన్ తదితర ఉత్పత్తుల వాడకం రోజురోజుకు పెరుగుతుండడం భయం కలిగించే విషయాలు. పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల దేశంలో రోజు రోజుకు సుమారు 2,500 మందికి పైగా మృత్యువాత పడుతున్నారని సర్వేలు ఆందోళన కలిగిస్తున్నాయి. రోజువారి మరణాల్లో 30 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వల్లనే సంభవిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి 100 మంది పురుషులు 12 శాతం పొగాకు వినియోగించడం వలన పొగాకు ఉత్పత్తుల వినియోగంలో దేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది అంటే ఎంత మంది పొగాకు వినియోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.**

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

- సరదాగా మొదలైతే బానిసలే
- కుర్రకారు వెర్రిపొగ
- ప్రాణాంతకరమైన మానడం లేదు
- యువత అలవాట్లలో పొగాకు ఒకటి
- స్మోకింగ్ మృతులే ముప్పై శాతం
- నేడు నో స్మోకింగ్ డే




**కుర్రకారు వెర్రి పొగ....**

స్నేహితుల మధ్య పోటీతో మొదలయ్యే ఆట 'చూడరా రింగులు తిప్పుతా' అంటూ వెర్రిగా ఆరంభించే ప్రాణాల వేట దూమపానమే. పసితనం నుంచి యవ్వనంలోకి అడుగుపెట్టిన 'అలజడి వయస్సు'లో ఆరంభమయ్యే అలవాటు కేవలం 15 ఏళ్లలో వారి శరీరంలో కీలక వ్యవస్థలో తిష్ట వేస్తుంది. క్యాన్సర్ మహమ్మారికి పురుడు పోస్తుంది. అప్పటికీ కొనసాగిస్తే ఇక ప్రాణాలను ఒక్కొక్కటిగా ఆక్రమించి, ఆవహించి కేవలం మరో పదేళ్లలో మృత్యుముఖాన్ని చూపిస్తుంది. పొగతాగే వారు కేవలం తన ఆరోగ్యాన్ని ఇంటి నుంచి పనిచేసే చోటు వరకు కనీసం మరో పది, పదిహేను మందికి అనారోగ్యం అంటిస్తారు. అందుకే ఇది ఇప్పుడు వ్యక్తిగత రుగ్మత నుంచి సామాజిక సమస్యగా మారింది. దేశానికి ఆయువు పట్టు లాంటి యువతలో పొగతాగే అలవాటు అత్యంత ప్రమాదకరంగా తయారవుతుంది. పొగ తాగటం వల్ల హాయిగా ఉంటుందని, ఆలోచ నలు చురుగ్గా ఉంటాయని యువత చెబుతుండగ ఇదే విషయం నిపుణులతో మాట్లాడినప్పుడు వారి సమాధానం ఏమిటంటే సిగరెట్ తాగడం వల్ల మెదడు ఉత్తేజం మాట వాస్తవమే కానీ తొలిదశలో మాత్రమే ఇలా ఉంటుందని తర్వాత పొగాకు బాగా అలవాటు పడే కొద్ది హార్మోన్ల విడుదల తగ్గుతూ వస్తుందని అంటున్నారు.

**పొగ తాగడం వల్ల అనర్థాలు.....**

సిగరేట్, బీడీ, చుట్ట తాగడం వల్ల నికోటిన్తో పాటు టార్ (బూడిద) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్ సైనెడ్, అమ్మోనియా ఫార్మాల్డిహైడ్, ఆర్సెనిక్ డిడిటి లాంటి హానికర పదార్థాలు శరీరంలోకి తేలికగా చేరే ప్రమాదం ఉంది. అంతేగాక ఒక్క సిగరెట్ తాగితే అందులో సుమారు 4 వేల రసాయనాలు ఉంటాయి. అందులో 43 రకాల క్యాన్సర్ కారకాలతో పాటు 400 వందల రకాల విషపూరితమైనవిగా గుర్తించారు. ఇక సిగరెట్ ను ఒక్కసారి పీల్చితే 0.25 ఔన్సా టాన్ విడుదల అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. దీనిలో కొంత భాగం ఊపిరితిత్తుల్లోని నాళాలకు అంటుకుంటుందని వివరిస్తున్నారు. ఇలా సిగరెట్లు విపరీతంగా తాగేవారిలో ఊపిరితిత్తుల్లో టార్ పేరుకుపోయి నల్లగా తయారవుతాయి. అంటే ఊపిరితిత్తు లంతా బూడిద మయమవుతాయి. అందులోని కణాలు కణతులుగా మారి క్యాన్సర్‌గా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫిల్టర్ సిగరెట్ల కన్నా చుట్ట, బీడీ, ఫిల్టర్ లెస్ సిగరెట్ల వల్ల ఈ టార్ ప్రభావం ఎక్కు వగా ఉంటుంది. ధూమపానం వల్ల విడుద లయ్యే కార్బన్ డై ఆక్సైడ్ ఊపిరితి త్తుల్లోకి చేరుకుని రక్తంలో కలు స్తుంది. అనంతరం రక్తంలోని హిమోగ్లోబిన్తో చర్య జరిపి కార్బాక్సిహిమోగ్లోబిన్ గా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా మారడం ద్వారా శ్వాస క్రియ ద్వారా అందిన ఆక్సిజన్ రక్తంలో కలవదు. దీంతో కణాలకు అందాల్సిన



ఆక్సిజన్ అందదు. ఈ చర్యలు నిరంతరాయంగా కొనసాగడం వల్ల కణాలకు ఆక్సిజన్ అందక అవయవాలు క్రియారహి తంగా మారుతాయని వారు హెచ్చరిస్తున్నారు. ఇది కూడా ప్రాణాంతకం కావచ్చునని ధూమపానం వల్ల విడుదలయ్యే మిగిలిన హైడ్రోజన్ సైనైట్, అమ్మోనియా, ఫార్మల్డిహైట్, ఆర్సెనిక్, డీడీటి లాంటి విషపూరిత రసా యనాల వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. కాగా భారత్‌లో మగవారు 48 శాతం ఆడవారు 20శాతం పొగాకు వినియోగిస్తున్నట్లు అలాగే గ్రామాల్లో ప్రతి ఐదుగురిలో ఇద్దరు, పట్టణాల్లో ప్రతి నలుగురిలో ఒకరు సిగరెట్ తాగుతున్నట్లు అధ్యయనాల్లో వెల్లడైంది.

**పొగాకు ఉత్పత్తులు తినడం వల్ల...**

పొగాకులో ఉండే నికోటిన్ మెదడు ఉత్తేజ పరుస్తుంది దీంతో ఎసిటైల్ కోలింగ్ అనే రసాయనం విడుదలై మనం ఎంతో హుషారుగా ఉన్నట్లు చేస్తుంది. ఈ భావనతోనే పొగాకుకు అలవాటు పడుతున్నారు. పొగాకు నమిలితే నికోటిన్తో పాటు లెడ్ కాడ్మియం లాంటివి విడుదల అవుతాయి. ఇవి శరీరంలో ఉండే (ఆక్సైడ్, పెరాక్సైడ్, సూపర్ ఆక్సైడ్ హానికరమై నవి) నుపెంచుతాయి. సాధారణంగా ఈ ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కొనే శక్తి దేహానికి ఉంటుంది. ఎప్పుడైతే దేహం ఎదుర్కొనే కంటే ఫ్రీ రాడికల్స్ ప్రభావం ఎక్కువ అయితే అప్పుడు దుష్ప్రభావాలు మొదలవుతాయి. ఈ హానికరమైన పదార్థాలు ఎక్కువ అవడం వల్ల డిఎన్ఎ దెబ్బతింటుంది. దీంతో విపరీతంగా (ట్యూమర్)గా రూపాంతరం చెందుతుంది. ఇవే క్యాన్సర్ కణాలుగా మారతాయి. పాన్లు, గుట్కాలు ఎక్కువగా నమిలే వారికి నోరు, గొంతు, పేగు క్యాన్సర్లు వస్తాయి. పొగాకు ఉత్పత్తులు వినియోగించిన వారు ఎక్కువ అవడం వల్ల శరీరంలోని ప్రతి అవయవం క్రమంగా మారుతుంది. ప్రస్తుతం పొగాకు నమిలేవారిలో సెక్స్ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడవుతోంది. ప్రాణాలు కోల్పోవడం కాకుండా వాటిని వదిలేసి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించాలి.

### ధూమపానం హానికరం..

**డాక్టర్ వి. సుమలత,**
**ఊపిరితిత్తులు, అస్తమా ఎలర్జీ వ్యాధి నిపుణులు**
**-సుమ హాస్పిటల్ కరీంనగర్**



ధూమపానం ఆరోగ్యానికి హానికరం. పొగతాగే వారు, గుట్కా పాన్ తినే వారు అనేక వ్యాధులతో ఆస్పత్రులకు వస్తుంటారు. చాలామంది పొగ తాగే వారిలో టీబీ, క్యాన్సర్ తదితర వ్యాధులకు గురవుతున్నారు. ప్రతి ఏటా చాలా మంది మృత్యువాత పడుతున్నారు. స్మోక్ చేయడం వల్ల టీబీ వ్యాధిగ్రస్తులు పెరిగి పోతున్నారు. పొగతాగడం ఆరోగ్యానికి హరించడమే ఆరోగ్యాలను కాపాడుకోవాలి.

## నిన్న ఎయిర్ టెల్.. ఈరోజు జియో.. స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం

నినాదం మార్కెట్

స్పేస్‌ఎక్స్ స్టార్‌లింక్ హై స్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలతో నిన్న ఎయిర్ టెల్ ఒప్పందంకుదుర్చుకోగా,ఈరోజు ముఖేష్ అంబానీకి చెందిన జియో ప్లాట్ ఫామ్స్ లిమిటెడ్ అగ్రిమెంట్ చేసుకుంది. ఈఒ ప్పందంతర్వాత,భారతదేశంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాలతో సహా దేశవ్యా ప్తంగా ఉపగ్రహ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఈ క్రమంలో టవర్లు అందుబాటులో లేని ప్రాంతాల్లో కూడా ఇంటర్ నెట్ సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ వార్తల నేపథ్యంలో షేర్లు ఈరోజు పుంజుకున్నాయి. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు కూడా లాభాలను గడిం చాయి. ఒక రోజు ముందు అంటే నిన్న (మార్చి 11న) స్పేస్‌ఎక్స్ భారతీ ఎయిర్ టెల్‌తో కూడా చేతులు కలిపింది.

ఈ అగ్రిమెంట్ ద్వారా

ఈ ఒప్పందంతో మెరుగైన ఇంటర్ నెట్ సేవల కోసం జియో, స్పేస్‌ఎక్స్ (స్టార్ లింక్) కలిసి పనిచేయనున్నాయి.ఈ క్రమంలో జియోతన రిటైల్ దుకా ణాలు,




ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్టార్ లింక్ ఉత్పత్తులను విక్రయించనుంది. అద నంగా ఇదికస్టమర్ సర్వీస్,ఇన్ స్టాలే షన్, యాక్టివేషన్ సౌకర్యాలను అం దిస్తుంది. ఈభాగస్వామ్యం ద్వారా జియో దేశవ్యాప్త నెట్‌వర్క్‌తోపాటు డేటా ట్రాఫి క్‌లో కూడాఅగ్రస్థానానికి చేరుకునే అవ కాశం ఉంది. దీంతో స్టార్‌లింక్ తన ఉప గ్రహ వ్యవస్థద్వారా దేశంలోని మా రు మూల, గ్రామీణ ప్రాంతాలకు మెరు గైన ఇంటర్నెట్ సేవలను అందించే ఛాన్సుంది.

రిలయన్స్ జియో ప్రకటన


ఈ సందర్భంగా ప్రతిభారతీయుడికి తక్కువ ధరల్లో వేగవంతమైన ఇంటర్నెట్ సేవ లను అందించడమే తమ మొదటి ప్రాధా న్యత అని జియో గ్రూప్ సీఈఓ మాథ్యూ ఒమెన్ అన్నారు. స్టార్‌లింక్‌ను భారతదే శానికి తీసుకురావడానికి స్పేస్‌ఎక్స్‌తో ఈ భాగస్వామ్యం ఒక కీలక నిర్ణయమని వెల్లడించారు. దీనిని జియో నెట్‌వర్క్‌కు యాడ్ చేయడం వల్ల అనేక మంది జియో యూజర్లకు హై-స్పీడ్ ఇం టర్నెట్ యాక్సెస్ లభిస్తుందన్నారు. దీం తోపాటు దేశవ్యాప్తంగా అనేక కమ్యూ నిటీలు, వ్యాపారాలు కూడా బలోపేతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచానికి హై-స్పీడ్ ఇంటర్నెట్


ఈ ఒప్పందం తర్వాత వ్యాపారాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, మారుమూల ప్రాంతాలకు స్టార్‌లింక్ సేవలు అందించడానికి స్పేస్‌ఎక్స్ ఎయి ర్‌టెల్, జియో కలిసి పనిచేస్తాయి. ఇప్ప టికే స్టార్‌లింక్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు హై స్పీడ్ ఇంటర్నెట్ సేవలను పలు దేశాల్లో అందిస్తోంది. ఇది అంతరిక్షంలో 7 వేలకు పైగా ఉప గ్రహాలను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద ఉపగ్రహ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.దీంతో స్టార్‌లింక్ ఇంటర్నెట్ ద్వా రా స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, వీడియో కాల్ వంటి అనేక సేవలను మరింత సులభంగా వినియోగించుకోవచ్చు.

## ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి ర్యాపిడో!..

### జొమాటో, స్విగ్గీల ఆధిపత్యానికి చెక్?




బైక్ టాక్సీ ప్లాట్‌ఫామ్ ర్యాపిడో మరో కొత్త వ్యాపారంలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ప్రస్తుతం రైడ్‌లు మాత్రమే చేస్తున్న ర్యాపిడో యాప్ తన వ్యాపార విస్తరణలో భాగంగాఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ర్యాపిడో సంస్థ ప్రతినిధులు ఇటీవల పలు రెస్టారెంట్ల నిర్వాహకులతో భేటీ అయి ఈ విషయంలో సంప్రదింపులు సైతం జరిపినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌పై జొమాటో ఫ్లాట్ ఫామ్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటి కమిషన్ స్ట్రక్చర్ ను సవాల్ చేసే లక్ష్యంతో ర్యాపిడో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. 2015 లో బైక్ ట్యాక్సీ ప్లాట్ ఫామ్ గా తన కార్యకలాపాలను ప్రారంభించిన ర్యాపిడో ఒక దశాబ్ద కాలంలోనే దేశంలోనే రైడ్ షేరింగ్ స్పేస్ లో రెండవ స్థానాన్ని ఆక్రమించుకుంది. సంస్థ తదుపరి వృద్ధి ప్లాన్ లో భాగంగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.



## బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్..

### భారీగా పెరిగిన గోల్డ్ ధరలు

నిన్నటి ధరల మీద పోలిస్తే.. ఈ రోజు ధరలు పెరిగాయి. 22 క్యారెట్స్ బంగారం ధర రూ. 450 కు పెరిగి రూ. 80,650 గా ఉంది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర రూ. 490 కు పెరిగి రూ. 87,980 కి విక్రయిస్తున్నారు. కిలో వెండి ధర రూ.1,09,000 గా ఉంది. అయితే, తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో బంగారం రేట్లు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

**హైదరాబాద్‌లో నేటి బంగారం ధరలు:**

22 క్యారెట్ల బంగారం ధర–రూ.80,650
24 క్యారెట్ల బంగారం ధర–రూ.87,980

## ఏడు నెలల కనిష్ఠానికి దిగొచ్చిన రిటైల్ ద్రవ్యోల్బణం

భారత రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్టానికి దిగొచ్చింది. ప్రధాన ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత(సీపీఐ) ద్రవ్యోల్బణం 3.61 శాతంగా నమోదైంది. అంతకుముందు జనవరిలో ఇది 4.31 శాతంగా ఉంది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) లక్ష్యం 4 శాతం కంటే దిగువకు పడిపోవడం ఆరు నెలల్లో ఇదే మొదటిసారి. సమీక్షించిన నెలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో కీలకమైన ఆహార ద్రవ్యోల్బణం జనవరిలో 5.97 శాతం నుంచి 3.75 శాతానికి గణనీయంగా తగ్గింది. ఇది 2023, మే తర్వాత కనిష్టమని గణాంకాలు పేర్కొన్నాయి. గత నెలలో కూరగాయల ధరల ద్రవ్యోల్బణం జనవరిలో 11.35 శాతంతో పోలిస్తే 1.07 శాతానికి తగ్గింది. తృణధాన్యాల ధరలు 6.10 శాతం పెరగ్గా, పప్పుధాన్యాల ధరలు 0.35 శాతం తగ్గాయి. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 4.59 శాతం నుంచి 3.79 శాతానికి, పట్టణాల్లో 3.87 శాతం నుంచి 3.32 శాతానికి చేరుకుంది. మరోవైపు, జనవరి నెలకు సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ(ఐఐపీ) 5 శాతం పెరిగింది. అంతకుముందు 2024, డిసెంబర్ ఇది 3.5 శాతం మాత్రమే వృద్ధి నమోదు చేసింది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఓ) విడుదల చేసిన డేటా ప్రకారం, ఐఐపీ సూచీలో తయారీ రంగ ఉత్పత్తి 5.5 శాతం, మైనింగ్ ఉత్పత్తి 4.4 శాతం, విద్యుదుత్పత్తి 2.4 శాతం మాత్రమే పెరిగింది.



# యధేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):** మంథని మండలం సిద్దపల్లి గ్రామం లో సివిల్ సప్లయర్, మంథని ఎస్సై డి .రమేష్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఓ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన దాదాపు 106 ప్లాస్టిక్ బస్తాలు 54.40 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యం నిల్వ చేసిన ఎండి రియాజ్ (38) అదుపులోకి తీసుకుని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంథని కేంద్రంగా చాలాకాలంగా బియ్యం అక్రమ రవాణా సాగుతుందని సమాచారం. అయినప్పటికీ ఈ దందాను నియంత్రించడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.బియ్యం అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతూ రాష్ట్ర సరిహద్దులు దాటుతున్నాయి. మహారాష్ట్రలోని సిరోంచకు పెద్ద ఎత్తున బియ్యం తరలుతున్నాయి. రేషన్ బియ్యం దందాతో కొందరు కోట్లకు పడగలెత్తారు. చిరు వ్యాపారులు నియమించుకుని అక్రమ కార్యకలాపాల్లో మునిగి తేలుతున్నారు. అయితే అక్కడక్కడా పోలీసులు, పౌర సరఫరా శాఖ అధికారులు బియ్యం రవాణా చేసే వాహనాలను పట్టుకుంటుండగా





తెర వెనుక ఉండే సూత్రధారుల కంటే పాత్రధారుల పైన కేసులు నమోదు అవుతున్నాయి. వ్యాపారులు పట్ట పగలు గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుంచి బియ్యం కిలో రూ. 8-10 ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఆటోలలో ఊరూరా సేకరించి మహారాష్ట్రకు రవాణా చేస్తున్నారు. ఫిర్యాదులు అందిన చోట్ల మాత్రమే తనిఖీలు చేసి పట్టుకుంటున్నారు. రేషన్ షాపుల నుంచి నేరుగా బియ్యం పక్కదారి పట్టిన సందర్భాలు పలుమార్లు వెలుగులోకి వచ్చాయి.

## శభాష్.. ఆర్కే-6



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 12(నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే -6 గని ఉత్పత్తితో పాటు రక్షణలోనూ ప్రథమ స్థానంలో నిలిచిందని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆర్కే-6 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాన్ని 20 రోజుల ముందుగానే చేదించి భూగర్భ గనుల్లో ముందు వరుసలో నిలిచిందని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు సమన్వయంగా పనిచేసి నిర్దేశించే లక్ష్యాన్ని ముందుగానే చేరుకోవడంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, ఆర్కే-5, ఆర్కె-6 గ్రూపు ఏజెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం



**మంథని టౌన్ మార్చి 12 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం బుధవారం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిశయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. 2025 - 26 విద్యా సంవత్సరం నూతన డిగ్రీ అడ్మిషన్ల కోసం మంథని పట్టణంలో ఉన్న బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి కళాశాలలో ఉన్న సౌకర్యాలు, కోర్సుల వివరాల గురించి తెలిపారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కృష్ణ, డా.లక్ష్మీనారాయణ,సతీష్, అమర్నాథ్, ముకుందం, మానస, రజిత, ఫర్హన, సహజ,శ్వేత బిందు, కృష్ణ ,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

**- డీఆర్డీఏ పీడీ కాళిందినీ**




**మంథని మార్చి12 (నినాదం న్యూస్):** నేటి కాలంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డీ అర్ డీ ఏ పి డి కాళిందినీ అన్నారు. మంథని లో బుధవారం వెలుగు రేఖా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక రోజూ ఉండటం అదీ ఇలా అందరితో కలసి జరుపుకోవడం అనందకరం అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. వారిని సద్వినియోగ పరుచుకొని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందేలా చేసుకోవాలనీ సూచించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో డప్పు నేర్చుకున్న మహిళలు చేపట్టిన డప్పు ప్రదర్శనను తిలకించారు. మహిళలు పురుషులకు దీటుగా ఇలాంటి పనులు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. పలు రంగాలకు చెందిన మహిళలలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీ డీ ఏం జయప్రకాష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంజనీ, ఏపీఏం పద్మ , సంస్థ సీఈఓ రజిత, న్యాయవాదులు షబానా , శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాలు బొజ్జ స్వాతి, ఏ ఎన్ ఏం కవిత, మహిళా కానిస్టేబుళ్లు స్రవంతి, సంధ్య పాల్గోన్నారు.

## అకారణంగా కాదు ఆధారాలతో తొలగించారు

**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామ వసుంధర గ్రామైక్య సంఘమునకు చెందిన వి ఓ ఏ ను ఆకారణంగా కాకుండా ఆధారాలతో ఫిర్యాదు చేస్తేనే తొలగించడం జరిగిందని ఆ సంఘం సభ్యులు గణపతి సౌజన్య, లక్కం సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న గొరిగే జయసుధ అనేక అక్రమాలకు పాల్పడుతూ గ్రామంలో అన్ని గ్రూపుల వద్ద డబ్బులు వసూలు చేస్తుందాన్నారు. అంతే కాకుండా గ్రామానికి సంబంధించిన వివో డబ్బులు కట్టిన తర్వాత రసీదులు ఇవ్వకపోవడం లింకేజీ ఏది తీసుకున్న తీసుకున్న వారి దగ్గర డబ్బులు వసూలు చేయడం ఇలాంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతుందని గ్రామ వసుంధర సభ్యుల అందరము కలిసి ఆమెను సీఏ నుండి తొలగించడం జరిగిందన్నారు. మంథని ఐకెపి సిబ్బందికి కానీ ఏపీఎం కానీ పెద్దపల్లి డిఆర్డిఓ వాళ్లకు కానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. వసుందర గ్రామైక్య సంఘం సభ్యులు వి ఓ ఏ జయసుధ అనేక వివో మీటింగ్ లలో తీర్మానం లేకుండా ముందుగానే సంతకాలుతీసుకొని ఈ అక్రమాలకు పాల్పడు తుందన్నారు.

## గిరిజన హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 12(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టారు . ఈ సంధర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ జి.ఒ 64 అమలు నిలిపివేయాలని, పాత పద్ధతిలోనే జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మి నెంట్ చేయాలనీ, కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని అన్నారు. వయస్సు మళ్ళిన వర్కర్ల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలన్నారు. విధ్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం ఇవ్వాలని. ఎండాకాలం సెలవులలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలు సర్వీస్ లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26000లు చెల్లించాలన్నారు. ఆదివాసీ గిరిజనుల ప్రధానమైన హెూళీ పండుగను పురస్కరించుకుని పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడ శ్యాంరావు మేశ్రం సీతారాం జిల్లా నాయకులు సధాశివ్, ఇందు, రమేష్, పత్రుబాయి, రాంబాయి మాన్కు వసంత్ రావ్, జంగూ, దివ్యా, మామిడి లక్ష్మీ, ఇతరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు

- **జిల్లా స్టాంపుల శాఖ అధికారి. బి ప్రవీణ్ కుమార్**



**సుల్తానాబాద్, మార్చి 12(నినాదం న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించామని జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్ స్పష్టం చే శారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా స్టాంపుల శాఖ జిల్లా అధికారి బి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సదస్సు లో నిర్మాణ సంస్థల ప్రజలు, దస్తావేజు లేఖర్లు పా ల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్ ఆర్ ఎస్ రిజిస్ట్రేషన్ పై అవగాహన పొందారని అన్నారు. ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్గదర్శకాలను పూర్తి స్థాయి లో వివరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తోపాటు దస్తవేదు లేఖ రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపై కేసు నమోదు చేయాలి

- **ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి**
- **15 నెలలుగా నిర్లక్ష్యం మూలంగానే 35 మంది బలి**
- **మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని మార్చి12 (నినాదం న్యూస్) :** ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు కారకుడైన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పై కేసు నమోదు చేసి పోలీసులు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దొంతుల శ్రీవాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి పదిహేను నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 15 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే సుమారు 35 మంది బలయ్యారని అందుకు కారణమైన ప్రభుత్వ బాధ్యునిగా దుద్దిల్ల శ్రీధర్‌పై 106 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తాము అధికారంలో ఉండగా ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన మంత్రికి రక్తపు మరకలు అంటవద్దని ఇప్పుడు పోలీసులు ఏకంగా ప్రమాద స్థలాన్ని నీళ్ల పోసి కడిగేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రమాదం జరిగిన సమయంలో బాధితులకు అండగా నిలిచి రూ.30 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించామని ఇప్పుడు మంత్రిగా ఉన్న దుద్దిల్ల శ్రీధర్ మృతుల కుటుంబాల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకుని రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, శేఖర్, నాయకులు ఆసం తిరుపతి, మల్యాల మోహన్, సైండ్ల సత్యం, రేండ్ల అశోక్, స్వామి, రాము, పోశం తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ సైన్స్ ల్యాబ్‌తో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొదిస్తున్నాం

- **జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి12(నినాదం న్యూస్) :** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చెడ్వాయి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను బుధవారం మొబైల్ సైన్స్ ల్యాబ్ బృందం సందర్శించింది. జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మాట్లాడుతూ మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొదిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి పెరిగి, ఆవిష్కరణలు చేసే సామర్థ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు పుస్తకాలలో చదివిన శాస్త్రీయ అంశాలను ప్రత్యక్షంగా చూసి, అనుభవించి, మరింత అవగాహన పెంచుకుంటారన్నారు. ఈ తరహా శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో పరిశీలన, విశ్లేషణా నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. అయస్కాంతంతో ఆటలు, న్యూటన్ నియమాలు, ఉపగ్రహాల పనివిధానం, దృష్టి మోసాలు, విద్యుత్ ప్రవాహం, జీవ కణాలు, గణిత పునాదులు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. శాస్త్ర విజ్ఞానం మాత్రమే కాకుండా, సాంకేతికత, గణిత శాస్త్రాలపై అవగాహన పెరగడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. రమేష్ బాబు, సైన్స్ ఉపాధ్యాయులు టీ. రాకేష్, సిహెచ్. సుమిత, ఉపాధ్యాయులు యం. రాజకమలాకర్‌రెడ్డి, డి. శిల్ప, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 2లో 143 ర్యాంక్ సాధించిన మహేష్



**మంథని మార్చి12 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట రాజా గౌడ్ కుమారుడు గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 143 ర్యాంక్ సాధించాడు. కాగా ఇంతకీ ముందు కూడా గ్రూప్ 4 ఫలితాలలో విజయం సాధించి ప్రస్తుతం పెద్దపల్లి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టుదలతో సివిల్స్ ప్రిపేర్ అయిన మహేష్ గౌడ్ మొదటి దఫా లో సివిల్స్ రాకపోవడంతో గ్రూపులో విజయం సాధించారు. జేఎన్టీయూ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన మహేష్ గౌడ్ ఇంటర్మీడియట్ విద్యను మంథనిలో నుంచి చైతన్య జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ లో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించారు. ఇప్పటికైనా సివిల్స్ సంపాదించాలని లక్ష్యంతో ప్రిపేర్ అవుతున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. మహేష్ గౌడ్ కు డిప్యూటీ తాసిల్దార్ కానీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం లభించే అవకాశం ఉంది.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- **మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేష్**



**పెద్దపల్లి,మార్చి12(నినాదం) :** పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులు,అమర్ నగర్ నుండి పెద్ద మజీద్ వరకు మరియు దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వార జరుగుతున్న అభివృద్ధి పనులను బుదవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు.రోడ్డు వెడల్పు లో భాగంగా మిషన్ భగీరద నల్లలు పోయినట్లయితే వెంటనే నల్ల కనెక్షన్ల మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

- **యువ సంకల్ప పౌండేషన్ అధినేత తుమ్మ రాజ్ కుమార్**
- **కస్తూర్బా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ**



**సుల్తానాబాద్, మార్చి 12(నినాదం న్యూస్):** విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మం చి ఫలితాలు సాధించాలని యువ సంకల్ప ఫౌండే షన్ వ్యవస్థాపకుడు తుమ్మ రాజ్ కుమార్ విద్యా ర్థులకు సూచించారు. బుధవారం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా హై స్కూల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఉప యోగపడే పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతోనే బం గారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నా రు. విద్యతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రా ణించాలని పదవ తరగతితోనే భవిష్యత్తుకు తొలి మెట్ట అని చెప్పారు. అదేవిధంగా 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాలోనే సు ల్తానాబాద్ మండలాన్ని అగ్రగామిగా నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క స్తూర్బా ప్రిన్సిపాల్ స్వప్న,ఫౌండేషన్ సభ్యులు ఆ రెపల్లి సర్వేశ్, ఎలగందుల మల్లేశం తో పాటు ఉ పాధ్యాయులు లక్ష్మి, కవిత ,సునీత విద్యార్థిని వి ద్యార్థులు పాల్గొన్నారు.

## లోవోల్టేజీ సమస్య తీర్చేందుకు కెపాసిటర్ల ఏర్పాటు


- **రైతులకు విద్యుత్ సమస్య లేకుండాచేయడమే మా లక్ష్యం**
- **పొలం బాటకార్యక్రమంలో భాగంగా ఏడీఈ బాలకృష్ణ**



**చెన్నూరు, మార్చ్ 12 (నినాదం న్యూస్) :** వేసవి కాలంలో లోవోల్టేజ్ సమస్య రాకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని, రైతుల పంటలు కాపాడాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం లో భాగంగా లైన్ కెపాసిట ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్పీడీసీఎల్ ఏడీఈ బాలకృష్ణ తెలిపా రు. మండలంలోని నాగాపూర్ ఫీడర్ పరిదిలోని చాకె పల్లి గ్రామంలో పంట పొలాల వద్ద బుధవారం లైన్ కెపాసిటర్లను ఏర్పాటు చేయించారు. ఆయన మాట్లాడుతూ తక్కువ వోల్టేజ్ సమస్య వలన రైతుల పంట పొలాల్లోని మోటార్లు కాలిపోయి పొలాలు ఎండే అవకాశం ఉన్నందున, రైతులకు అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రక్షణ చర్యలలో భాగంగా కెపాసిటర్లను ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. అలాగే వేసవిలో ప్రతి రోజు ట్రాన్స్ ఫార్మర్ ఎర్తకు మూడు సార్లు నీళ్ల పట్టించాలని సిబ్బందిని ఆదేశించారు ట్రాన్స్ ఫార్మర్లు. వ్యవసాయ మోటర్లు కాలి పోకుండా రైతులకు తగు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. రైతులకు విద్యుత్ వలన ఎలా ంటి ఇబ్బంది కలిగిన వెంటనే శాఖ అధికారులకు సమాచారం అందించా లని సూచించారు. సిబ్బంది అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కొమ్మెర ఏఈ కేశెట్టి శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్లు రమేష్ రెడ్డి, రాజమల్లు, లైన్ మెన్లు ఉన్నారు.

## కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు

- **కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి**
- **ఇల్లు లేని పేదలను కలుపుకొని గుడిసెలు వేస్తాం**



**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో గిరిజన కళాశాల ఎదురుగా ఉన్న, పోచమ్మ గుడి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమిని బుధవారం సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములు రోజురోజుకు కబ్జాకు గురవుతున్నాయని మంథని శివారు తో పాటు ఏక్లాస్పూర్ ,అంగులూర్ ప్రభుత్వ భూములు కబ్జా కు గురవుతున్నాయాన్నారు.ముఖ్యంగా పోచమ్మ గుడి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమినీ అనుకొని ఉన్న చుట్టు ప్రక్కల వారు భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే భూములు అన్యాక్రాంతమవుతున్న రెవెన్యూ అధికారులు కళ్ళు లేని కబోదుల్లా వ్యవరిస్తున్నారని అన్నారు. మంథని ప్రాంతంలో పుట్టినటువంటి వారికి సొంత ఇల్లు లేకపోవడం విచారకరమని వేలాది కుటుంబాలు అద్దె కిరాయి ఇళ్లలో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన కూడా పేదవాడి సొంతింటి కల నెరవేరడం లేదని విమర్శించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మంథనిలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నిటింని పరిశీలించి భూముల చుట్టూ హద్దులు వేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను కలుపుకొని ప్రభుత్వ భూములలో గుడిసెలు వేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్,బావు రవి,మంథని లింగయ్య ఉన్నారు.

# పదిలో మంచి ఫలితాలు సాధించాలి

## అల్పాహారం పంపిణీలో కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, మార్చి 12(నినాదం న్యూస్): విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

- మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యా చరణ
- అదనపు తరగతి గదిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష





సుల్తానాబాద్, మార్చి 12(నినాదం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ఆ రఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచ రణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష అన్నారు. బుధవారం ఆయన సుల్తానాబాద్ ప ట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్ర కారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అ ప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడా లని కలెక్టర్ తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థా యిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన ట్లయితే 25శాతం రిబేట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పని సరిగా మా ర్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచర ణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అం దుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత ను పరిశీ లించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతు న్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను పరిశీలించి, ఆసుపత్రిలో సా ధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కే సులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రు లకు తరలిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడా లని అన్నారు. ఆసు పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు క్యాంటీన్ సంబంధి త వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యా శాఖ అధికారిరాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓడాక్టర్ మహేందర్, వైద్యాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లపై నిఘా అవసరం

## రామగుండం సిపి అంబర్ కిషోర్



మంచిర్యాల ప్రతినిధి, మార్చి 12(నినాదం న్యూస్): చట్ట వ్యతిరేక కార్యకలాపాల కుపాల్పడే రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. బుధవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆయన సందర్శించారు. రిసెప్షన్ కౌంటర్ పనితీరును పరిశీలించారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, కోర్టులో పెండింగ్ కేసులు, రికార్డులు తనిఖీ చేశారు. రౌడీషీటర్లు కదలి కలపై నిఘా పెంచాల న్నారు. బాధితుల సమస్యలను సత్వరమే పరి ష్కరించి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణం కీలకమైన ప్రాంతం ఇక్కడ ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో శాంతి భద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ విషయంపై అధికారులతో పలు సూచనలు ఇచ్చామని తెలిపారు. పారదర్శకతతో పాటు చట్ట బద్దతతో ఉత్తమ సేవలు అందించడంపై చర్చించడం జరిగిందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా ఉంటామని తెలిపారు. రామగుండం గోదావరిఖని ప్రాంతంలో తనిఖీ చేయడం జరిగిందని పెట్రో కార్ సిబ్బందిని తనిఖీ చేసి అలర్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పారిశ్రామిక ప్రాంతం ఎక్కువగా ఉండడంతో రాత్రి సమయం లో డ్యూటీ లకు వెళ్లే వాళ్ళు, ఇతర వ్యాపారం నిమిత్తం బయట తిరుగుతూ ఉంటారు కనుక ప్రజల సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కొరకు మా ఆఫీసర్స్ కూడా ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కి మంచి పేరుంది మరియు అధికారులకు సిబ్బందికి మంచి పనితీరు చేస్తారని దానితో ప్రజలకు మంచి పేరు ఉంది అధికారులు సిబ్బంది అందరు సమన్వయంతో మంచి టీమ్ లాగా పని చేస్తూ ప్రజలకు మంచి సర్వీస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, పట్టణ ఇన్స్ పెక్టర్ ప్రమోద్, కుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన డిసిపి కరుణాకర్


పెద్దపల్లి, మార్చి12(నినాదం) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపల్లి జిల్లా పోలీస్ శాఖలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.



NINADAM CINEMA

# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

## పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా



కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మిర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.

## ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'



హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్!


## కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ



బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్, నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు. నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు. దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు

తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్




ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం. ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. '÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివ కార్తికేయన్ తది తరులు తమ సినిమా కోసం ఇక్క డికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.

# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారిక అండ

## కిరణ్ అబ్బవరం హామీ



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుం డగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పని చేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.




# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741